

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ఏలూరు
జిల్లా వార్తలు
5
మంగళవారం 7 మే 2024

గోదారి గట్టున మోదీ గర్జన

ఆదికవి నన్నయ్య నడయాడిన ఈ గడ్డ నుంచి ఎన్డీయే ఈ ఎన్నికల్లో కొత్త అధ్యాయం సృష్టించబోతోంది. గెలిచేది కూటమి ప్రభుత్వమే. రాజమండ్రి, కాకినాడ, అమలాపురం, నరసాపురం పార్లమెంట్ అభ్యర్థులతోపాటు అసెంబ్లీ అభ్యర్థులందరినీ గెలిపించాలి.

- ప్రధాని నరేంద్ర మోదీ

గురి కుదిరింది



కేంద్రంలోను, రాష్ట్రంలోను మనమే గెలుస్తున్నాం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఎన్నికల సభలో ప్రధాని మోదీ

- వేమగిరిలో దద్దరిల్లిన కూటమి ప్రజాగళం
- ఆదికవి నన్నయను స్మరిస్తూ గోదావరి ఒడ్డు నుంచే చరిత్ర సృష్టిస్తున్నట్టు ప్రకటన
- ఆత్రేయపురం పూతరేకులు, తాపేశ్వరం కాజా తినాలని ప్రధానిని కోరిన లోకేశ్
- పవన్ వేదికపైకి రాగానే ఒక్కసారిగా మార్మోగిపోయిన సభ.. వేలల్లో హాజరు



సభకు హాజరైన వారికి అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ, లోకేశ్, పవన్, పురందేశ్వరి, శ్రీనివాస్‌వర్మ తదితరులు

(కాకినాడ/రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

గోదావరి గడ్డపై నుంచి ప్రధాని మోదీ గర్జించారు. ఎన్నికల శంఖారావం పూరించారు. రాబోయే ఎన్నికల్లో రాజమహేంద్రవరం నుంచే కొత్త చరిత్ర సృష్టిస్తామని ప్రతినబూనారు. ఆదికవి నన్నయ సరికొత్త అధ్యాయం సృష్టించినచోటే ఎన్డీయే కూడా విజయఢంకా పూరిస్తుందని ప్రకటించారు. ఎన్నికల ప్రచార సభలో భాగంగా సోమవారం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరిలో కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం సభ దద్దరిల్లింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి పోటెత్తిన జనప్రవాహంతో మార్మోగింది. అటు ప్రధాని మోదీ, ఇటు జనసేన అధినేత పవన్‌కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తదితర దిగ్గజాల హాజరుతో సభ కొత్త కళ సంతరించుకుంది. వేలాది మంది సభకు కాషాయ టోపీలు ధరించి మోదీ మోదీ అంటూ నినాదాలు చేయడంతో సభ హోరెత్తింది. పవన్ వచ్చిన వెంటనే సభలో ఉన్న వేలాది జనం కేరింతలు గోదావరి ఉప్పెనలా హోరెత్తింది. సరిగ్గా మధ్యాహ్నం మూడున్నరకు ప్రధాని మోదీ సభా వేదికపైకి రాగానే జనం నినాదాలు చేశారు. అటు తన ప్రసంగాన్ని మోదీ తెలుగులో ఆరంభించి అందరినీ అబ్బురపరిచారు. సభకు వచ్చిన రాజమహేంద్రవరం ప్రజలకు నమస్కారములు అంటూనే గోదావరి తల్లికి తల వంచి నమస్కరిస్తున్నా అనడంతో ఒక్కసారిగా ప్రాంగణం మార్మోగింది. ఆదికవి నన్నయ్య నడయాడిన ఈ గడ్డ నుంచి ఎన్డీయే ఈ ఎన్నికల్లో కొత్త అధ్యాయం సృష్టించబోతున్నామని చెప్పి గెలిచేది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం, నరసాపురం పార్లమెంట్ అభ్యర్థులతో పాటు అసెంబ్లీ అభ్యర్థులందరినీ గెలిపించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రాగానే రాజమహేంద్రవరం విమానాశ్రయం, కాకినాడ పోర్టు, జాతీయ రహదారి మరింత అద్భుతంగా అభివృద్ధి చెందుతాయని వివరించారు. చెన్నై-కాకినాడ పారిశ్రామిక కారిడార్ పనులు ఊపందుకుంటాయని చెప్పి ఇక్కడ ప్రజల మనసు చూరగొన్నారు. సభా వేదిక పైన కూటమి అభ్యర్థులను పలకరించారు. లోకేశ్ తన సరదా ప్రసంగంతో మోదీని ఆకట్టుకున్నారు. ఆత్రేయపురం పూతరేకులు, తాపేశ్వరం కాజా మోదీ తినాలని అనగానే నవ్వులు పూశాయి. అటు లోకేశ్ మాట్లాడే సమయంలో ఆయన ప్రసంగానికి మోదీ చప్పట్లు కొట్టారు. అలాగే వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని లోకేశ్ మోదీకి అందించారు. మంగళగిరి నుంచి తెచ్చిన చేనేత కండువాను మోదీకి అందించారు. కాగా సభా వేదికపైకి మోదీ రాగానే పవన్ మోదీకి శాలువా కప్పారు. అనంతరం కాళ్లకు నమస్కరిస్తుండగా ప్రధాని వారించి అడ్డుకున్నారు. మోదీకి వెంకటేశ్వరస్వామి జ్ఞాపిక అందించారు. ఇలా ప్రజాగళం సభ రాజమహేంద్రవరంలో కూటమి పార్టీలకు మంచి కిక్ ఇచ్చింది. స్వయంగా మోదీ వచ్చి సభలో పాల్గొనడంతో ఆయా అభ్యర్థుల్లో విజయంపై మరింత ధీమా పెంచేసింది.

మోదీకి సత్కారం

రాజమహేంద్రవరం వేమగిరి జాతీయ రహదారి పక్కనే ఖాళీ స్థలంలో సోమవారం సాయంత్రం జరిగిన కూటమి ఎన్నికల బహిరంగ సభకు విచ్చేసిన ప్రధానికి ఘన స్వాగతం లభించింది. మధ్యాహ్నం 3:30 గంటలకు సభా వేదికపైకి మోదీ చేరుకున్నారు. అటుపై సాయంత్రం 4:30 గంటలకు తన ప్రసంగాన్ని ముగించారు. తొలుత ప్రధానికి జనసేన అధినేత పవన్‌కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి శాలువాతో సత్కరించి శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని అందించారు.



ఎటూ చూసినా జనమే..

వేమగిరిలో ఏర్పాటు చేసిన కూటమి ప్రజాగళం సభ విజయవంతమైంది. టీడీపీ, జనసేన, బీజేపీ అభిమానులతో గ్యాలరీలన్నీ నిండిపోయాయి. జనం తండోపతండాలుగా రావడంతో జాతీయ రహదారి కిటకిటలాడింది. మహిళలు సైతం అధిక సంఖ్యలో రావడం విశేషం. సభ పూర్తయ్యే వరకూ ఎండను సైతం లెక్కచేయకుండా ఓపికగా ఉన్నారు. మోదీ, పవన్, లోకేశ్ ప్రసంగాలకు పెద్ద ఎత్తున స్పందిస్తూ చప్పట్లతో, నినాదాలతో హోరెత్తించారు. ప్రజాగళం సభకు ప్రధాని మోదీ హాజరుకావడంతో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అడిషనల్ డీజీ స్వీయ పర్యవేక్షణలో ఇద్దరు ఐజీలు తూర్పు గోదావరి ఎస్పీ జగదీశ్ సహా ఆరుగురు ఎస్పీలు.. మూడు వేల మంది పోలీసులు, కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహించాయి. సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన గ్యాలరీల్లోకి చేరుకోవడానికి ముందు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. 35 చెకింగ్ పాయింట్లను ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరినీ పరిశీలించి అనుమతించారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు నిరంతర గస్తీ కాశాయి. రోడ్డు పక్కన పార్క్‌చేసిన ద్విచక్ర వాహనాను తొలగించిన పోలీసులు.. వారి వాహనాలను పార్క్ చేసుకున్నారు. పోలీసు వాహనాలు వేదికకు సమీపంలోని జాతీయ రహదారిపై నిలపవద్దని, పార్కింగ్ ప్రదేశాలకు వెళ్లాలని వేదిక పైనుంచి ఓ పోలీసు అధికారిణి మైక్‌లో చెప్పినా ఫలితం లేకపోయింది. భద్రతా చర్యల్లో భాగంగా వాటర్ బాటిల్, పెన్, సిగరెట్, అగ్గి పెట్టె, గుట్కా, పార్టీ జెండాలను అనుమతించ లేదు. మోదీ రాకకు అరగంట ముందు నుంచీ.. ఆయన వెళ్లిన తర్వాత వరకూ వేదిక నుంచి హెలీప్యాడ్ వరకూ హైవేపై ఎవరినీ అనుమతించలేదు. మోదీ వెళ్లిన తర్వాత జనం తిరుగు ప్రయాణం కావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి.

మోదీ స్ఫూర్తి.. బాబు యుక్తి.. పవన్ శక్తి

ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తి, చంద్రబాబు యుక్తి, పవన్‌కల్యాణ్ శక్తి కలయిక అపూర్వం. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థుల ఘన విజయం తథ్యం. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనేది తెలుగుదేశం విధానమైతే, బాధితుల పక్షాన నిలబడి అన్యాయాన్ని ప్రశ్నించే పార్టీ జనసేన. కూటమి కలయిక రాష్ట్రంలో సుపరిపాలనకు కూటమి దోహదపడుతుంది. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కూటమి అధికారంలోకి రావాలి. గడచిన ఐదేళ్లలో మనం అన్ని రకాలుగా ఇబ్బందులు పడ్డాం. ఏ వర్గానికీ న్యాయం జరగలేదు. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా నిలబడడం నా అదృష్టం. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమిని ప్రజలు ఆశీర్వదించాలి.

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

అధికారం మనదే : శ్రీనివాసవర్మ

కేంద్రంలోను, రాష్ట్రంలోను ఎన్‌డీఏ అధికారంలోకి రాబోతోంది. రాష్ట్రంలో వ్యవస్థలను జగన్ నాశనం చేశాడు. ప్రపంచంలోనే ఐదో ఆర్థికశక్తిగా భారత్‌ను తీర్చిదిద్దిన ఘనత మోదీకి దక్కుతుంది.

- బీజేపీ నరసాపురం ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్‌వర్మ



చింతలపూడిలో ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

కట్టుదిట్ట భద్రత మధ్య ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ

- కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

చింతలపూడి/ఏలూరు సిటీ, మే 6 : ఎన్నికలకు సంబంధించి జిల్లావ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో ఈవీఎంల కమిషన్ ప్రక్రియ జరుగుతోందని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. చింతలపూడి మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న చింతల పూడి అసెంబ్లీకి సంబంధించి, ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏలూరు నియోజక వర్గానికి సంబంధించి 213 పోలింగ్ కేంద్రాల ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి టేబుల్ వద్దకు వెళ్ళి ఈవీఎంల కమిషన్ అమర్చే విధానాన్ని గమనించారు. బ్యాలెట్లు అమర్చిన తర్వాత సీలువేయడం, పూర్తయిన ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచే విధానాన్ని పరిశీలించారు. చింతల పూడి ఆర్వో కె.అద్దయ్య, వీఆర్వో జోజి, డ్వామా పీడీ రాము, ఏలూరు ఆర్వో ముక్కంటి, జడ్పీ సీఈవో సుబ్బారావు, తహసీల్దార్ మురార్జి తది తరులు పాల్గొన్నారు.

జిల్లాలో 93 శాతం ఓటరు స్లిప్‌ల పంపిణీ

ఏలూరు సిటీ, మే 6 : ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో నేటి వరకు 93 శాతం ఓటర్లకు ఓటరు స్లిప్‌లు పంపిణీ చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఓటరు స్లిప్‌లలో క్యూఆర్ కోడ్ ఉంటుందని తెలిపారు. జిల్లాలో 16,37,430 మంది ఓటర్లకు గాను ఇప్పటి వరకు 15,21,928 మంది ఓటర్లకు క్యూఆర్ కోడ్‌లతో కూడిన ఓటరు స్లిప్‌లను సంబంధిత బీఎల్‌వోల ద్వారా పంపిణీ చేశామన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ ద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్, రాష్ట్రం, జిల్లా పేరు, నెంబరు, హెల్ప్‌లైన్ నెంబరు వంటి ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు.

నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్

- ఏలూరు ఆర్వో ముక్కంటి

ఏలూరు సిటీ, మే 6 : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు మే 7, 8 తేదీల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎన్నికల విధులకు నియమించిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చు. ఏలూరు నియోజకవర్గంలో ఓటు కలిగి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వేసే నిమిత్తం కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు ఏలూరు ఆర్వో ముక్కంటి తెలిపారు. కాగా ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి సంబంధించి ఇతర జిల్లాల నుంచి 359 పోస్టల్ బ్యాలెట్‌లు రప్పించామని, మంగళవారం కోటదిబ్బలోని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయంలో ఓటు వేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ఓటుకు.. నోటు ఎర!



ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థులతో పాటు అందరూ తమ ప్రచారం ఉధృతం చేశారు. ఎండలు కాస్తున్నా .. వడగాల్పులు వీస్తున్నా ప్రచారంలోనే అంతా పరుగులు. ఈ సారి జరిగే ఎన్నికలు అందరికీ ప్రతిష్టాత్మకం. అందుకనే అన్నింటికి తలొగ్గి మరి ఓటర్లను కలిసి మద్దతు అభ్యర్థిస్తున్నారు. పట్టణ, గ్రామ ప్రాంతాల్లో ప్రచారం ముమ్మరం అయ్యింది. తమకు ఏ రూపంలో మెజార్టీ వస్తుందో వ్యూహాలు పన్ని, తాయిలాలు పంపిణీకి సిద్దమవుతున్నారు. ఈ విషయంలో అధికార వైసీపీ ఒక అడుగు ముందే ఉందన్న గుసగుసలు విన్పిస్తున్నాయి.

ఊరూవాడా పంపిణీ పండగ

- అనుకూలురులకైతే రూ.వెయ్యి అందజేత
- కుల సంఘాలకు రూ. 4 నుంచి 6 లక్షలు
- కూటమి ముఖ్యులే టార్గెట్‌గా వైసీపీ పన్నాగం
- ఒక్కొక్క నియోజక వర్గానికి రూ.20 కోట్లు చొప్పున పంపిణీ అంటూ ప్రచారం
- ఎన్నికల సంఘం కన్నుకప్పేలా స్కెచ్

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

గోదావరి జిల్లాల్లో కొన్ని తరగతుల ప్రజల్ని నగదుతో మాయం చేసి , బహుమతులతో బోల్తా కొట్టించి తమ గెలుపునకు అనుకూలంగా వ్యూహాలు పన్నడం ఇక్కడి రాజకీయ పార్టీలన్నింటికి వెన్నతో పెట్టిన విద్య. ఈసారి అధికార వైసీపీకి ఎదురు గాలి వీస్తోందని కూటమి, తమకు తిరుగులేదని వైసీపీ రోజూ పరస్పరం దండెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఓటుకు నోటు ఎర వేయడంలో పోటీలు పడుతున్నారు. ప్రత్యేకించి తమకు అనుకూలురు కాకుండా వ్యతిరేకంగా ఉన్న గ్రామాలను తమ వైపు తిప్పుకోవడానికి చెమటోడిస్తున్నారు.

అంతిస్తాం.. ఇంతిస్తాం..

ఓటర్లను ఆకట్టుకునే క్రమంలో కీలక నియోజకవర్గాలు అన్నింటిలోనూ రాబోయే మూడు రోజులు తాయిలాలు పంపిణీకి అనువుగా రంగం చేస్తున్నారు. కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కీలక నియోజకవర్గాలైన దెందులూరు, చింతలపూడి, కైకలూరు, వంటి నియోజకవర్గాలు అన్నింటిలోనూ గాలి తమ వైపు వేస్తుందన్న సంకేతాలు, ఓటర్లను దారికి తెచ్చుకోవడానికి ఓటుకు వెయ్యి చొప్పున అందించాలని ఇప్పటికే అధికార వైసీపీ ఎత్తుగడలు వేస్తున్నట్టు తెలుస్తోంది. దెందులూరు నియోజకవర్గంలో వైసీపీ ఏకపక్షంగా ఇప్పటికే గ్రామ గ్రామాన పంపిణీకి అనువుగా అన్ని ఏర్పాట్లు చేసిందని ప్రచారం సాగుతోంది. ఈ నియోజకవర్గాల్లో వైసీపీ, టీడీపీ మధ్య హోరా హోరీ పోరు సాగుతోంది. ప్రచారంలోనూ రాజకీయ సెగ తగ్గింది. దాడులు, ప్రతిదాడులు పేరిట కేసులు నమోదయ్యాయి. గాయాలతో కొంత మంది ఆస్పత్రుల పాలయ్యారు. ఈ నియోజకవర్గంలో తమదే పైచేయి కావాలన్నా భావంతో వైసీపీ ఇప్పటికే దూకుడుగా వ్యవహరిస్తోంది. నగదు, ఓటర్లకు బహుమతులు పంపిణీకి అనువుగా అన్ని గ్రామాల్లోనూ పావులు కదుపుతున్నట్లు ఇప్పటికే విస్తృత ప్రచారం జరుగుతోంది. టీడీపీ ఎక్కడికక్కడ అప్రమత్తమైంది. ప్రభాకర్, ఆయన అనుచరగణం అంతా ఎక్కడికక్కడ నిఘా వేసి పరిస్థితిని గమనిస్తున్నారు. అడ్డగోలు వ్యవహారాలను అడ్డుకునేందుకు టీడీపీ కూటమి సిద్ధంగానే ఉంది.

ఏలూరు నియోజకవర్గంలోనూ నగదు పంపిణీలో ఇప్పటికే వైసీపీ జాగ్రత్తపడుతోంది. మహిళా సంఘాల సభ్యులకు నేరుగా నగదు అందజేసే బాధ్యతను ఇప్పటికే ఆయా గ్రూపులకు నాయకత్వం వహిస్తున్న వారి చేతికి అందజేశారు. మూడు వంతులు పైగా గ్రూపులకు నగదు పంపిణీ సాగింది. ఏలూరు నగరంలోని పలు డివిజన్‌లలోనూ పంపిణీకి రంగం చేశారు. ఇక్కడి టీడీపీ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. కైకలూరు నియెజకవర్గంలోని బీజేపీ అభ్యర్థి కామినేని దూకుడును అడ్డుకునేందుకు భారీ సంతర్పణకు వైసీపీ సిద్ధమైనట్టు ఇప్పటికే ప్రచారం ఉంది. ఓటుకు వెయ్యికి తగ్గకుండా ఓటరు సంతృప్తి పడేలా చేతికందించేందుకు మహిళా గ్రూపులను, కొన్ని కుల సంఘాలను రంగంలోకి దింపారు. తమ అనుకూల ప్రాంతాల్లోన్నింటిలోనూ ఈ పంపిణీ పక్రియ ముగిసేలా కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసి మరి పంపిణీ టీమ్‌లను ఏర్పాటు చేసినట్టు చెబుతున్నారు. నూజివీడు నియోజకవర్గంలోనూ అధికార వైసీపీ ఇప్పటికే తమ పార్టీలోకి చేరాలనుకునేవారికి పార్టీ అభ్యర్థి ప్రతాప అప్పారావుకు అనుకూలంగా ఉన్నవారికి వారు సంతృప్తి పడే స్థాయిలో బహుమతులతో పాటు ఇతరత్రా పంపిణీకి సిద్ధమవుతున్నారు.

కూటమి బలమైన నియోజకవర్గాలే టార్గెట్

కూటమి పక్షాన అభ్యర్థులు పోటీ పడుతున్న నియోజకవర్గాల్లో తమకు అడ్డుగా, బలంగా నిలుస్తున్నారన్న అంచనా ఉన్న నియోజకవర్గాలపైన వైసీపీ ఇప్పటికే కన్నేసింది. ఈ నియోజకవర్గాలు అన్నింటిలోనూ మహిళా గ్రూపులు అన్నింటికి రూ.పది నుంచి పన్నెండు వేలు చొప్పున పంపిణీ పూర్తి చేశారు. మిగతా ప్రాంతాల్లో కుల సంఘాలకు ఓట్ల సంఖ్యను బట్టి మూడు నుంచి 6 లక్షలు రూపాయలు వెదజల్లుతున్నారు. ఇదంతా తెల్లవారుజాము నుంచి ఇంటింటికి సాగుతోంది. మరికొన్ని చోట్ల మిగతా పార్టీలు కన్ను కప్పి సాయంత్రం వేళ పూర్తి చేస్తున్నారు. ఎన్నికల సంఘం అధికారులు, పోలీసుల నిఘా వర్గాలు కంట పడకుండా మరి పంపిణీ పాత్ర పోషించేందుకు కొందరు స్పెషల్‌గా పని చేస్తున్నారు. పోలింగ్‌కు మూడు రోజులు ముందుగా ఈ పంపిణీ తతంగం పూర్తి చేసి పోలింగ్ రోజు నగదు పొందినవారంతా పోలింగ్ కేంద్రాలకు వెళ్లేలా స్కెచ్ చేశారు. నియోజక వర్గానికి వైసీపీ రూ.20 కోట్లు తగ్గకుండా పంపిణీకి ఏర్పాటు చేసినట్టు ఆనోట ఈనోటా ప్రచారం సాగుతోంది.

పోలవరం ప్రాజెక్టులో నిషేధిత వలలతో వేట

- అడ్డుకున్న మత్స్యశాఖ, అటవీశాఖ అధికారులు



మత్స్యకారులతో మాట్లాడుతున్న అటవీశాఖ , మత్స్యశాఖ అధికారులు

పోలవరం, మే 6 : పోలవరం ప్రాజెక్టు ఎగువన నిషేధిత ఐలా (చిన్న చేప పిల్లలను సైతం పట్టే చిన్న కన్నాలు గల వల)లతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి చేపలను వేటాడుతున్న మత్స్యకారులను సోమవారం పోలవరం, తూర్పుగోదావరి జిల్లా గోకవరం అటవీశాఖ రేంజ్ అధికారులు, మత్స్యశాఖ అధికారులు అడ్డుకున్నారు. నిషేధిత వలలు, దోమ తెరలతో లైసెన్సు లేకుండా వేట సాగిస్తున్న సమాచారం తెలుసుకున్న ఇరు శాఖల అధికారులు వేట జరుగుతున్న ప్రాంతానికి చేరుకుని మత్స్యకారులను హెచ్చరించి వలలు, బోట్లతో సహా బయటకు పంపించి వేశారు. అక్రమ వేట పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్టు పోలవరం అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ పరమేశ్వరరావు తెలిపారు. గతంలో ఇదే విధంగా ప్రాజెక్టు ఎగువన ఇతర రాష్ట్రాల నుంచి ప్రాంతాల నుంచి పడవలతో వచ్చి నిషేధిత ప్రాంతంలో, నిషేధిత వలలతో వేట కొనసాగిస్తున్న మత్స్యకారులను అధికారులు పలుమార్లు హెచ్చరించి బయటకు పంపివేశారు. అయితే కఠిన చర్యలు తీసుకోకపోవడం, కొందరు అధికార పార్టీ నాయకులు తమ రాజకీయ పలుకుబడితో వారికి అండగా ఉండి దందా కొనసాగిస్తున్నారని, నిత్యం టన్నుల కొద్దీ చేపలు పట్టించి కోళ్ళ ఫారాలకు, ఇతర పరిశ్రమలకు లారీలలో తరలిస్తున్నారని తాము ఉపాధి కోల్పోతున్నామని అధికారుల స్పందించి పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక మత్స్యకారులు కోరుతున్నారు.

ఏప్రిల్ వేతనాల కోసం సమగ్రశిక్ష ఉద్యోగుల లేఖ

ఏలూరు ఎడ్యుకేషన్, మే 6 : సమగ్రశిక్ష జిల్లా కార్యాలయాల పరిధిలో పనిచేస్తున్న అన్ని కేడర్ల ఉద్యోగులకు ఏప్రిల్ జీతాల బడ్జెట్‌ను ఇంతవరకు విడుదల చేయకపోవడం పట్ల ఏపీ ఎస్ఎస్ఏ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసా శ్రీనివాసరావు, జేఏసీ చైర్మన్ కాంతారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు వేతనాల చెల్లింపునకు బడ్జెట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సోమవారం పంపిన లేఖను స్థానిక పత్రికలకు విడుదల చేశారు. అసలే చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని, ఆ వేతనాలు కూడా సకాలంలో రాకపోవడం వల్ల ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నాయన్నారు. ప్రతీనెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించేలా ముందస్తు బడ్జెట్ కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు.

1,79,530 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ఏలూరు సిటీ, మే 6 : జిల్లాలో ఇప్పటివరకు 1,79,530 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసి అనుసంధానం చేయబడిన రైస్‌మిల్లులకు ర్యాండమ్ సెలక్షన్ ద్వారా తరలించినట్టు జేసీ లావణ్యవేణి సోమవారం తెలిపారు. జిల్లాలో రబీ పంటకాలం 2023-24కు సంబంధించి 2,40,000 మెట్రిక్ టన్నుల లక్ష్యానికి 1,97,852 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విక్రయించడానికి రైతులు నమోదు చేసుకున్నారని తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.359.83 కోట్లు కాగా ఇంతవరకు రూ.238.22 కోట్లు రైతుల వ్యక్తిగత ఖాతాలకు జమ చేశామన్నారు. ముదినేపల్లి, పోలవరం మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో మిగిలి పోయిన 172 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా కొనుగోలు చేశామన్నారన్నారు.

'ఐసెట్'కు 101 మంది గైర్హాజరు

ఏలూరు ఎడ్యుకేషన్, మే 6 : ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు సోమవారం ఏలూరులోని మూడు కేంద్రాల్లో రెండు సెషన్లలో నిర్వహించిన 'ఐసెట్ ఆన్‌లైన్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పరీక్ష కేంద్రంలో ఉదయం సెషన్‌కు 123 మంది విద్యార్థులు, మధ్యాహ్నం సెషన్‌కు 128 మంది, సిద్ధార్థ క్వెస్ట్ పరీక్ష కేంద్రంలో 162, 152 మంది, సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 136, 138 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 101 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష నిర్వహణను టీసీఎస్ సంస్థ ప్రతినిధులు పర్యవేక్షించారు.

ఓటర్లకు అవగాహన కల్పిస్తూ.. 2,500 జానపద కళాజాతాలు

- పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యం : డీపీవో



కళాజాత నిర్వహిస్తున్న కళాకారులు

ఏలూరు కలెక్టరేట్, మే 6: సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచే లక్ష్యంగా ఓటర్లకు అవగాహన కల్పిస్తూ జిల్లాలో ఇప్పటి వరకు 2,500 జానపద కళాజాత కార్యక్రమాలు నిర్వహించినట్టు స్వీప్‌నోడల్ అధికారి, డీపీవో శ్రీనివాస్ విశ్వనాథ్ తెలిపారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో 83.70 శాతం ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. ఏలూరు నియోజక వర్గంలో అధికశాతం ఓటు వేయడానికి ముందుకు రాకపోవడంతో 68.10 శాతం మాత్రమే పోలింగ్ నమోదైందన్నారు. జిల్లాలోని 1,743 పోలింగ్ కేంద్రాలకు 409 కేంద్రాల్లో తక్కువ పోలింగ్ నమోదైందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైందని, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు 80 రోజుల నుంచి పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చామన్నారు. రానున్న ఎన్నికల్లో 92 శాతం ఓటింగ్ లక్ష్యంగా కలెక్టర్ ఓటర్స్ టర్నవుట్ ప్రణాళికను ఆమోదించారన్నారు.



ఆచంట సైకిల్ జోరు

ఆచంట అసెంబ్లీ బరిలో రెండు ప్రధాన పార్టీలు కాలుదువ్వుతున్నాయి. తెలుగుదేశం కూటమి, వైసీపీ నుంచి ఇద్దరు మాజీ మంత్రులు పోటీ పడుతున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఇద్దరు నేతలు తమదైన ముద్ర వేసుకున్న వారే. మంత్రులుగా జిల్లా రాజకీయాల్లో కూడా చక్రం తిప్పారు. మరోసారి ఎన్నికల బరిలో నిలిచారు. ఆచంటలో 2019 నుంచి ఆ ఇద్దరే ప్రత్యర్థులు. మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. తెలుగుదేశం, జనసేన బీజేపీ కూటమి అభ్యర్థిగా పితాని సత్యనారాయణ, వైసీపీ నుంచి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పోటీ పడుతున్నారు. ఇద్దరు నేతలు వ్యూహ ప్రతివ్యూహాల్లో ఆరితేరిపోయారు.

- ఆచంట

• విజయం దిశగా దూసుకెళుతున్న సైకిల్ • స్పీడ్ తగ్గిన ఫ్యాన్ • హస్తవాసి అంతంతమాత్రమే



పితాని సత్యనారాయణ
టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి

బలాలు

బీసీ వర్గాలకు మొదటి నుంచి అండగా ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, మంత్రిగా పలు అభివృద్ధి పనులు చేయడం, అందరిని కలుపుకోయే తత్వం, జనసేన, బీజేపీ మద్దతు.

బలహీనత

- మనసులో మాట సూటిగా చెప్పేయడం
- కార్యకర్తలు తప్పుచేస్తే వెంటనే అడిగేయడం, కడిగేయడం.







ఆచంట నుంచి పితాని మూడోసారి..

ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ మూడోసారి పోటీ పడుతున్నారు. 2009లో ఆచంట నియోజకవర్గం నుంచి పితాని సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ పక్షాన పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం 2014 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి పోటీ చేసి గెలుపొందారు. కాంగ్రెస్ ప్రభుత్వం, టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించారు. ఆచంట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. అదే 2019 ఎన్నికల్లో పితానిపై వైసీపీ పక్షాన పోటీ చేసిన చెరుకువాడ శ్రీరంగనాథరాజు విజయం సాధించారు. ఇప్పుడు మళ్లీ కూటమి తరపున పితాని బరిలో ఉన్నారు. రెండు నెలలపాటు పాదయాత్ర నిర్వహించి ప్రతి గడపకు వెళ్లారు. కూటమిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని నాలుగు మండల గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకున్నారు. కూటమి అభివృద్ధిని, అజెండాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. మరోవైపు సామాజిక వర్గాల వారీగా మద్దతు కూడగట్టుకోవడంలో ఈ సారి పితాని వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. పగలు పాదయాత్ర, రాత్రి వేళల్లో గ్రామంలో ముఖ్యనేతలతో సమీక్షలు నిర్వహించి పార్టీ బలం, బలహీనతలను ఆంచనా వేశారు. చక్కదిద్దే ప్రయత్నాలు చేశారు. ఇవన్నీ ఇప్పుడు పితానికి కలసి వస్తున్నాయి. గత ఎన్నికల్లో జనసేన విడిగా పోటీ చేసింది. ఇప్పుడు కూటమికి అండగా నిలిచింది. టీడీపీ ఓటు బ్యాంకుతోపాటు, జనసేన ఓటుబ్యాంకు ఇప్పుడు పితానికి కలిసి వస్తోంది. నియోజకవర్గం నలుమూలలా ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. మరోవైపు పితాని గెలుపొందితే మంత్రి పదవి ఖాయమన్న విశ్వాసం ఆచంట ప్రజల్లో బలంగా ఉంది. ఇదికూడా పితానిని గెలుపు దిశగా తీసుకువెళుతుందని పార్టీ శ్రేణులు విశ్వసిస్తున్నాయి.

ఆచంట బరిలో ఉన్న అభ్యర్థులు

1. అలూరి చిన్నారావు	బీఎస్‌పీ	ఏనుగు
2. శ్రీరంగనాథరాజు	వైసీపీ	ఫ్యాన్
3. నెక్కంటి సత్యనారాయణ	కాంగ్రెస్	హస్తం
4. పితాని సత్యనారాయణ	టీడీపీ	సైకిల్
5. కాకి శ్యాం కుమార్	జేబీబీపీ	కోటు
6. వెలగల శ్రీనివాసరెడ్డి	జేబీఎన్‌పీ	బ్యాటరీ టార్చి
7. పూర్ణచంద్రశేఖర్	స్వతంత్ర	బ్యాట్స్‌మెన్
8 సికిలే రత్నంరాజు	స్వతంత్ర	ఏడు రేకల కలం పాళి
9అల్లాడి సూర్యభాస్కరరావు	జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ	సిలిండర్

మొత్తం ఓటర్లు:	**1,88,017**
గౌడ, శెట్టిబలిజ:	56 వేలు (సుమారు)
కాపు:	27 వేలు
ఎస్సీలు:	40 వేలు
రెడ్డి:	15 వేలు
క్షత్రియులు:	11 వేలు
కమ్మ:	9 వేలు
మిగిలిన కులాలు	30 వేలు

చెరుకువాడ ఎదురీత

గడచిన ఎన్నికల్లో ప్రతి ఇంటికి వెళ్లారు. అందరినీ ఆప్యాయంగా పలుకరించారు. అందరి కష్టాలు విన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున శ్రీరంగనాథరాజు విజయం సాధించి మంత్రి పదవి దక్కించుకున్నారు. ఈ సారి ప్రభుత్వ వ్యతిరేకత రంగనాథరాజును వెంటాడుతోంది. పార్టీ శ్రేణులు దూరమయ్యాయి. కొందరినే రంగనాథరాజు నమ్ముకున్నారు. నియోజకవర్గంలో వారే చక్రం తిప్పారు. దాంతో పార్టీ విధేయులంతా ఇప్పుడు విముఖతతో ఉన్నారు. మరోవైపు ఐదేళ్లపాటు వలంటీర్లపై ప్రభుత్వం ఆధారపడడంతో కేడర్‌తో సంబంధాలు తెగిపోయాయి. దానికితోడు ఇసుక దందాలో ఆచంట మండలంలో ఇద్దరు సర్పంచ్‌లు అంతా తామై వ్యవహరించారు. వారిద్దరితో ఆచంట మండలంలో పార్టీకి వ్యతిరేకత ఎదురవుతోంది. పెనుమంట్రలో ఇద్దరు మహిళల నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. దానివల్ల అక్కడ కూడా పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి ఉంది. పార్టీ శ్రేణులకంటే రాజీనామా చేసిన వలంటీర్లపైనే ఇప్పుడు ఆచంటలో వైసీపీ ఆధారపడుతోంది. గత ఎన్నికల్లో గెలుపుకోసం కష్టపడిన ముఖ్య నాయకులు ఇప్పుడు దూరంగా ఉన్నారు. ఒక వర్గానికే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ కొన్ని గ్రామాల్లో మరో వర్గం దూరంగా ఉంటోంది. ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కలసి వస్తాయని రంగరాజు ఆశిస్తున్నారు. గత ఎన్నికల ముందు రంగరాజు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ఆచరణ సాధ్యం కాలేదు. మరోవైపు నియోజకవర్గంలో అభివృద్ధి లేదన్న భావన ప్రజల్లో ఏర్పడింది. ఇవన్నీ ఇప్పుడు వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.



చెరుకువాడ శ్రీరంగనాథరాజు
వైసీపీ అభ్యర్థి

బలాలు

ప్రత్యర్థివర్గాల్లో సైతం దూసుకెళ్లే గుణం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కలసి వస్తాయని అంచనా. మహిళలందరూ వైసీపీ వైపే ఉన్నారని ధీమా.

బలహీనత

- కార్యకర్తలు చనువుగా రంగరాజును కలుసుకోలేకపోవడం.
- కొందరికే ప్రాధాన్యం. ఇతరులకు దూరం పెట్టడం.

నూజివీడు హోరా హోరీ



నూజివీడు క్యాపిటల్ సిటీ ఆఫ్ మ్యాంగోస్. గతంలో 14 పరగణాలకు రాజధాని కేంద్రం. నూజివీడు కోటలో ఇప్పటివరకు మూడు సార్లు మినహా మిగిలిన కాలమంతా 'వెలమ'ల ఆధీనంలో ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఈసారి ఆయనకు గట్టిపోటీ ఎదురైంది. పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరి నూజివీడు సీటు సాధించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో పార్థసారథి మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ప్రతాప్ వరుసగా మూడోసారి గెలిచి, వైసీపీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి దక్కుతుందనే ఆశాభావంతో, గతం కన్నా భిన్నంగా, పట్టుదలతో ఎన్నికల వ్యూహాలు రచిస్తున్నారు. ఈ ఇద్దరు నిన్నటిదాకా మిత్రులే. అసెంబ్లీలో బెంచ్‌మేట్‌లు కూడా. ఇప్పుడు చెరోపార్టీలో ఉండి ప్రత్యర్థులుగా మారారు. ఈ నియోజకవర్గంలో గతంలో గెలిచిన డాక్టర్ ఎమ్మార్అప్పారావు, పాలడుగు వెంకట్రావు మంత్రులుగా పని చేశారు. -నూజివీడు

ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత కూటమికి వరం.. వైసీపీ వెనకబాటు

నియోజకవర్గంలో ప్రధానపార్టీలైన వైసీపీ, తెలుగుదేశం పార్టీలు అంతర్గత తలనొప్పులతో సతమతమవుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేకత, ఉద్యోగులు, టీచర్లలో అసంతృప్తి, వైసీపీ స్థానిక ప్రజాప్రతినిధుల విభేదాల నడుమ విజయంపై వైసీపీ నేతల్లో ఆందోళన నెలకొంది. స్థానిక తెలుగుదేశంలో గ్రూపు విభేదాలు, ముద్దరబోయిన వెంకటేశ్వరరావు వర్గంను కలుపుకోవడంలో జరిగిన జాప్యం వంటి అంశాలతో తెలుగుదేశం సతమతమవుతోంది. ఎన్నికలను చంద్రబాబు, జగన్ మధ్యే అనే అంశాన్ని ప్రజలు చూస్తున్నారు. అదే తమను ఈసారి ఎన్నికల్లో గట్టు ఎక్కిస్తుందనే ఆశాభావంతో స్థానిక టీడీపీ ఉంది. నూజివీడు బరిలో పోటీ మాత్రం నువ్వానేనా అన్నట్లు సాగుతోంది. ఎవరు గెలిచినా ఇక్కడ తక్కువ మెజార్టీతోనే విజయం అందుకుంటానని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

పోటీ ఉత్కంఠభరితం

నూజివీడు బరిలో ప్రధాన పార్టీల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా సాగుతోంది. తెలుగుదేశం రెబల్ అభ్యర్థి ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో నామినేషన్ ఉపసంహరించి తిరిగి ఆయనను పార్టీలో చేర్చుకోవడం, అభ్యర్థి పార్థసారథి ఆర్థిక బలవంతుడు కావడంతో తెలుగు తమ్ముళ్లలో జోష్ పెరిగింది. నిన్నటి వరకు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఎన్నికల బరిలో ఉండడంతో, తెలుగుదేశం ఓట్లు చీలి తమకు సునాయాస విజయం లభిస్తుందని వైసీపీ భావించింది. ముద్దరబోయిన తిరిగి సొంత గూటికి చేరుకోవడంతో ఆ పార్టీనేతలు తమ ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇరు పార్టీలు హోరా హోరీ తలపడుతున్నాయి.

అసెంబ్లీ బరిలో ఉన్న అభ్యర్థులు

1. కొలుసు పార్థసారథి	టీడీపీ	సైకిల్
2. సి.వెంకటేష్	బీఎస్పీ	ఏనుగు
3. మరీదు కృష్ణ	కాంగ్రెస్	హస్తం
4.మేకా వెంకటప్రతాప్ అప్పారావు	వైసీపీ	ఫ్యాన్
5. పాము రవీంద్ర	ఆర్‌పీఐ	కరెంటుస్తంభం
6. ఎస్.ఎస్.పి చంద్రరావు	స్వతంత్ర	పెన్‌స్టాండ్
7. ఆముదాల ఇస్సాకు	స్వతంత్ర	టార్చ్‌లైట్
8. కొలుసు కమలలక్ష్మి	స్వతంత్ర	హ్యాంగర్
9. బొట్ల శివసత్యనారాయణ	స్వతంత్ర	ల్యాప్‌టాప్
10. మందలపు శ్రీనివాసరావు	స్వతంత్ర	ఓడ



మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

బలాలు

- స్థానికుడు, సౌమ్యుడు, వివాదరహితుడు.
- కృష్ణా జలాల తాగునీరు పథకం, మోడల్ హౌసింగ్ కాలనీ అయిన ఎమ్మార్ అప్పారావు కాలనీ,

బలహీనత

- వైసీపీ తరపున రెండుసార్లు గెలిచినా అభివృద్ధి లేకపోవడం.
- పదేళ్లలో కేడర్‌కు వ్యక్తిగత పనులు జరగకపోవడం.
- కుమారుడి వ్యవహారాలతో ప్రజల్లో ఏర్పడిన విముఖత.


కొలుసు పార్థసారథి

బలాలు

- నూజివీడులో వరుసగా రెండు సార్లు ఓటమితో సానుభూతి.
- విజయం సాధించాలని తెలుగు తమ్ముళ్లలో పట్టుదల.
- తొలిసారి నూజివీడు బరిలోకి దిగడం.

బలహీనత

- స్థానికేతరుడు, గెలిచినా స్థానికంగా ఉండడు. విజయవాడలోనే మకాం ఉంటాడని ప్రచారం.
- పార్టీలో స్థానికంగా గ్రూపుల మధ్య విభేదాలు.



ఎన్నికల్లో చిన్నారుల సందడి..



రాజకీయ నేతలు, కార్యకర్తలు మెడలో పార్టీ కండువాలు, తలకు పార్టీ రంగు క్లాత్ చుట్టి ప్రచారం చేస్తున్నారు. పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో చిన్నారులు కూడా ఎన్నికల్లో సందడి చేస్తున్నారు. పార్టీ జెండాలు, కండువాలు వేసుకుని సరదాగా ఇంట్లోనే తిరిగేస్తున్నారు. తణుకు పట్టణంలోని ఆరో వార్డులో కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల ప్రచారంలో చిన్నారి పసుపు కండువా తలకు చుట్టుకొని, మెడలో లోకేశ్, ఆరిమిల్లి ఫొటోల కండువా వేసుకుని ఆకట్టుకుంది. అత్తిలి మండలం వరిఘేడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆరిమిల్లి కృష్ణతులసికి చిన్నారి అభిమాని సైకిల్ బొమ్మ బహూకరించాడు. సైకిల్‌పై వచ్చిన ప్రభుత్వం మంచి భవిష్యత్ ఇస్తుందని చిన్నారిని కృష్ణతులసి ఆశీర్వదించారు. - తణుకు



ప్రచారానికి గిట్టుబాటు కూలీ



సార్వత్రిక ఎన్నికలు వ్యవసాయ, దినసరి కూలీలకు భలే గిరాకీ. ప్రతిరోజూ గ్రామాల్లో రాజకీయ సమావేశాలు, మీటింగ్‌లు, ప్రచారాలు ఉండడంతో వ్యవసాయ కూలీలకు గిట్టుబాటు కూలి దొరుకుతోంది. ప్రచారాలకు మీటింగ్‌కు వెళితే రోజుకు రూ.500 నుంచి రూ.వెయ్యి మొత్తంతో పాటు బిర్యానీ, మందు బాటిల్స్ ఇస్తారు. మహిళలకు బిర్యానీతో పాటు మరో రూ.200 అదనంగా ఇస్తున్నారు. అధికార పార్టీ నాయకులు అధికంగా ఓటర్లకు మద్యం, డబ్బు ఎర చూపుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు కూడా తక్కువగా ఉండడంతో కొన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేయిస్తున్నారు. ఉపాధి పనులకు వెళితే రూ.250 మించి ఇవ్వడం లేదు. రాజకీయ సమావేశాలు, ప్రచారాలకు వెళితే సాయంత్రానికి డబ్బులు అందుతాయి. ఒక్కొక్క ఇంటి నుంచి ఇద్దరు నుంచి ముగ్గురు వరకు రాజకీయ ప్రచారాలకు వెళుతున్నారు. పొలం పనుల కంటే ఇదే బాగుందని కూలీలు సంతోషిస్తున్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం బిర్యానీ, రాత్రి మందు బాటిల్, రూ.500 నుంచి రూ.వెయ్యి వస్తోంది. మరో వారంరోజులు పొలం పనులకు వెళ్లేది లేదని కూలీలు చెబుతున్నారు. - ఏలూరు రూరల్

అందరూ బంధువులే..



ఆ గ్రామంలో అందరూ బంధువులే. 250 ఓట్ల వరకు ఉంటాయి. ఎన్నికలు వచ్చినప్పుడల్లా గ్రామానికి కాపు నాయకులు ప్రత్యేకంగా ప్రచారానికి వెళతారు. చింతలపూడి మండలం వెంకటాపురం పంచాయతీలోని లక్ష్మీనరసింహపురం ప్రత్యేకత ఇది. సుమారు 126 ఇళ్లలో బంధువులే కావడంతో ఏ ఫంక్షన్ జరిగినా అందరికి పిలుపులు ఉంటాయి. ఓట్లు కూడా ఒకేలా ఉంటాయంటే పొరపాటే. ఏ పార్టీకి చెందిన బంధువులు ఆ అభిమానానికే ప్రచారం చేస్తుంటారు. వివిధ పార్టీల నాయకులు గ్రామంలో ఒకరి బంధువుల ద్వారా మరొకరితో ప్రచారం చేయిద్దామనుకున్నా ఎవరి అభిమానం వారిది అంటూ చొరవ తీసుకోవడం లేదు. బంధుత్వాలు శుభకార్యాలు, సొంత విషయాలకే పరిమితం అంటున్నారు. - చింతలపూడి

అక్కా.. బాగున్నావా

రాజకీయ పలకరింపులు




బాగున్నావా అక్కా.. ఎలా ఉన్నావ్ చెల్లీ.. ఏంటి పెద్దమ్మా.. తాతా ఏంసేత్తున్నావ్.. తల్లీ అబ్బాయెక్కడ.. ఇలా గ్రామాల్లో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రేమ ఒలకబోస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు తెలిసినా తెలియకపోయినా అందరినీ వరుసలతో పలకరిస్తున్నారు. ఇవి రాజకీయ పలకరింపులని వాళ్లకీ తెలుసు.. వీళ్లకీ తెలుసు. అభ్యర్థులు ఇలా పలకరిస్తూ వెళుతుంటే వెంటే ఉన్న కార్యకర్తలు ఆయా పార్టీల మేనిఫెస్టో, నమూనా బ్యాలెట్ పేపర్లు ఇచ్చి ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇంతకు ముందు అభ్యర్థులే స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఓ నమస్కార బాణం వేసేసి తన ఎన్నికల గుర్తును కూడ చెప్పి మరీ వెళ్లే వారు. ఇప్పుడు ట్రెండ్ మారింది. అభ్యర్థులు వాహనాలపై దణ్ణం పెట్టుకుంటూ వెళ్తుంటే ఎనకాల వచ్చే వారు గుర్తులు చెబుతూ అనుసరిస్తున్నారు. - ముదినేపల్లి

గ్రామాల్లో ఎన్నికల పందేలు..

ఉంగుటూరు నియోజకవర్గ అసెంబ్లీ స్థానంలో విజయంపై గ్రామాల్లో జోరుగా పందేలు కాస్తున్నారు. కూటమి తరఫున జనసేన అభ్యర్థి రంగంలో దిగడంతో మాదే గెలుపు అంటూ అధికార పక్షం నాయకులు లక్షకు, రెండు లక్షలు ఇస్తామంటూ ముందుకు వచ్చారు. ప్రస్తుతం గాలి మారింది. అధికారపార్టీ నేతలు చప్పబడ్డారు. కూటమి నేతలు కోసు పందేలకు తహతహలాడుతున్నారు. కూటమి అభ్యర్థి తరపున లక్షకు లక్షన్నర చెందుతూ ఇస్తామంటూ పందేలకు పరుగులు పెడుతున్నారు. అధికారపార్టీ నేతలు మాత్రం వెనకడుగులు వేస్తున్నారు. - భీమడోలు

బ్రాహ్మణ పథకాలు రద్దు

వైసీపీ పాలనలో తప్పని తిప్పలు



ఏలూరు రూరల్, మే 6: టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పలు పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేస్తూ వచ్చింది. వివిధ సామాజిక వర్గాల వేలాది మంది లబ్ధిదారులు నష్టపోయారు. బ్రాహ్మణులకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది. టీడీపీ హయాంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసింది. వైసీపీ ప్రభుత్వం వాటిని ఒక్కొక్కటి రద్దు, మరికొన్ని అమలులో కాలయాపన చేసింది. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఒక కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు వృద్ధులున్నా అందరికి పింఛన్ వచ్చేది. వైసీపీ ప్రభుత్వం ఒక కుటుంబంలో కేవలం ఒకరికే పింఛన్ అంటూ కోత పెట్టింది. తర్వాత సామాజిక పింఛన్ పతకానికి మార్పు చేయడంతో అనేకమంది బ్రాహ్మణ వృద్ధులకు రద్దయింది. వయస్సుతో నిమిత్తం లేకుండా భర్తను కోల్పోయిన, ఒంటరి బ్రాహ్మణ మహిళలకు సైతం టీడీపీ ప్రభుత్వం నెలవారీ పింఛన్ కార్పొరేషన్ ద్వారా అందించేది. దీన్ని సైతం వైసీపీ ప్రభుత్వం నిలుపుదల చేసింది. బ్రాహ్మణ విద్యార్థుల విదేశీ విద్యకు కార్పొరేషన్ ద్వారా గతంలో ఆర్థిక సాయం అందేది. దీన్ని కూడా వైసీపీ ప్రభుత్వం నిలిపివేసింది. బ్రాహ్మణులు చనిపోయినప్పుడు గరుడ పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేసే విధంగా టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దరఖాస్తు చేసుకున్న 10 నుంచి 15రోజుల్లో రూ.10వేలు మృతుల వారసులకు అందేవి. ప్రస్తుతం ఈ పథకంలో దరఖాస్తు చేసుకున్న వారు అనేక మంది నెలల తరబడి ఎదురు చూస్తున్నారు. కారు, నాలుగుచక్రాల వాహనాలు కొనుగోలు చేసి అద్దెకు తిప్పడం ద్వారా స్వయం ఉపాధి పొందేవిధంగా టీడీపీ హయాంలో కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణ యువతకు రుణాలు ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఇది అమలు చేయడం లేదు.

బ్రాహ్మణులను అణగదొక్కారు



సీఎం జగన్ ఐదేళ్ల నుంచి రాష్ట్రంలోని బ్రాహ్మణులను అణగదొక్కారు. ఎన్నికల ముందు జగన్‌కు బ్రాహ్మణులు గుర్తుకు వస్తారు. పూజారులు, అర్చకులపై దాడులు జరిగినప్పుడు స్పందించలేదు. గత ఎన్నికల్లో బ్రాహ్మణులకు ఇచ్చిన హామీల్లో జగన్ ఒక్కటి నెరవేర్చలేదు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 11 పథకాలు అమలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేషన్ పూర్తిగా ఎత్తేసే పరిస్థితి వచ్చింది. కేవలం నవరత్నాల పేరుచెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. చంద్రబాబు సీఎం అయితే బ్రాహ్మణ సంక్షేమం సాధ్యం.

సత్యవాడ దుర్గాప్రసాద్, అధ్యక్షుడు, రాష్ట్ర బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య

ఆ సామాజిక వర్గానిదే హవా !

జిల్లాలో అతితక్కువ ఓటర్లు కలిగి నియోజకవర్గం నరసాపురం. రెండు మండలాలు, ఒక పట్టణం కలిగి ఉన్న ఈ నియోజకవర్గంలో 1.68 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.వీరిలో అత్యధిక ఓటర్లు కాపు కులస్థులే. సుమారు 55 వేల మందిపైగా ఉన్నారు. ఈ కారణంగా 1978 నుంచి ప్రతి ఎన్నికలోనూ ప్రధాన పార్టీల్లో ఏదో ఒక్కటి ఈ సామాజికి వర్గానికి చెందిన నాయకులకే టిక్కెట్లు ఇస్తూ వస్తున్నాయి. ప్రత్యర్థిగా మరో సామాజికవర్గం పోటీ చేయడం గత 50 ఏళ్లుగా కొనసాగుతుంది. అయితే తొలిసారి కాపు సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులెవరూ ప్రధాన పార్టీల అభ్యర్థులుగా లేకపోవడం గమనార్హం. 1978లో జనతా పార్టీ తరుపున కాపు సామాజిక వర్గానికి చెందిన పోలిశెట్టి వాసుదేవరావు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పరకాల శేషావతారం నిలిచారు. ఆ తరువాత 1981 ఉప ఎన్నికల్లో వాసుదేవ రావు జనతా నుంచి , కాంగ్రెస్ అభ్యర్థిగా పరకాల కాళికాంబ నిలిచారు. టీడీపీ ఆవిర్భావం తరువాత ఈ స్థానం ప్రతి ఎన్నికల్లోనూ కాపులకే కేటాయిస్తూ వచ్చింది. 1983, 85ల్లో హరిరామజోగయ్య, 1989, 94లో కొత్తపల్లి సుబ్బారాయుడు, 1996 ఉప ఎన్నికల్లో కొత్తపల్లి జానకీరామ్, 1999 నుంచి 2004 వరకు కొత్తపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. 2009లో ఆయన ప్రజారాజ్యం నుంచి పోటీ చేస్తే కాంగ్రెస్ అభ్యర్థిగా ముదునూరి ప్రసాదరాజు పోటీలో నిలిచారు. తిరిగి 2014లో టీడీపీ అభ్యర్థిగా బండారు మాధవనాయుడు, ప్రత్యర్థిగా వైసీపీ నుంచి కొత్తపల్లి నిలిచారు. 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి బండారు,వైసీపీ నుంచి ముదునూరి,జనసేన నుంచి నాయకర్‌లు నిలబడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, భారత్ చైతన్య యువజన పార్టీల నుంచి కాపు సామాజిక వర్గానికి చెందిన కానూరి బుజ్జీ, ఆకుల వెంకటస్వామిలు ఉన్నారు.

- నరసాపురం

పార్టీ శిబిరాలు..వెలిశాయ్..


భీమవరం మండల గ్రామంలో వెలిసిన శిబిరం

గ్రామాల్లో పార్టీ శిబిరాలు వెలిశాయ్.. ఎన్నికల హడావుడి మరింత పెరిగింది. గ్రామాల్లో ఒక్కో పార్టీ నుంచి రెండు మూడు శిబిరాలు సెంటర్ల వారీగా ఏర్పాటు చేశారు. నాయకులు, కార్యకర్తలకు వ్యూహరచనలు చేసే ప్రయత్నంలో నిమగ్నమవుతున్నారు. శిబిరాలు రాజకీయ చర్చా వేదికలుగా మారాయి. దానికి తోడు శిబిరాలలో ఎక్కువ మందితో హడావుడి చేసి ఆ గ్రామంలో మా పార్టీదే హవా అని నిరూపించుకునే ప్రయత్నాల్లో నాయకులు ఆలోచనలు చేస్తున్నారు. మూడు పార్టీలు, జనసేనలో యువత ఎక్కువగా ఉండడంతో శిబిరాలు సందడిగా కనిపిస్తున్నాయి.

- భీమవరం రూరల్

అబ్బయ్య చౌదరి ఎన్నికల ప్రచారంలో వివాదం


ఎమ్మెల్యేని నిలదీస్తున్న మహిళ


మహిళల ఇంటిపై వేసిన రాయి

ఏలూరు రూరల్, మే 6: దెందులూరు నియోజకవర్గం వైసీపీ ఎన్నికల ప్రచారంలో మరోసారి వివాదం చెలరేగింది. ఇటీవల దెందులూరులో వైసీపీ నాయకుల తీరుతో పలు వివాదాలు కొనసాగుతుండగా తాజాగా సోమవారం రాత్రి ఏలూరు రూరల్ మండలం ప్రత్తికోళ్లలంక గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అబ్బాయిచౌదరి ఎన్నికల ప్రచారంలో మరో వివాదం చెలరేగింది.గ్రామంలోని హైస్కూల్ వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉండగా కొందరు వైసీపీ నాయకులు అక్కడి మహిళల ఇళ్లపై రాళ్ల దాడి చేసినట్లు స్థానిక మహిళలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆవేశంతో రగిలిపోయిన మహిళలు ఇంటి బయటకు వచ్చి నేరుగా అబ్బయ్య చౌదరిని నిలదీశారు. తమకు రావలసిన డబ్బును సైతం రాకుండా అడ్డుకున్న దొంగ అంటూ మహిళలు కేకలు వేయడంతో చేసేదేమీ లేక అబ్బయ్య చౌదరి మౌనంగా ముందుకు వెళ్లిపోయారు..

రసవత్తరం.. నరసాపురం





అసెంబ్లీ నియోజకవర్గాలు :
నరసాపురం, భీమవరం, ఆచంట, ఉండి, పాలకొల్లు, తాడేపల్లిగూడెం,తణుకు

మొత్తం ఓటర్లు	: 14,72,923
మహిళలు	: 7,51,313
పురుషులు	: 7,21,532
ఇతరులు	: 78



పొలిటికల్ రివ్యూ

కూటమి అభ్యర్థిగా భూపతిరాజు శ్రీనివాసవర్మ
నరసాపురం పార్లమెంట్ స్థానంలో మూడోసారి బీజేపీ
వైసీపీ నుంచి బరిలో గూడూరి ఉమాబాల
అసెంబ్లీ అభ్యర్థుల బలాబలాలపైనే బేరీజు
సామాజిక సమీకరణాలు ఎవరికి కలిసొచ్చేను ?

రాష్ట్రంలోనే నరసాపురం లోక్‌సభ స్థానానికి ప్రత్యేకత ఉంది. ఇక్కడ ఎంపీగా గెలుపొందిన వారు కేంద్రంలో గుర్తింపు పొందారు. కేంద్ర మంత్రి పదవులను అలంకరించారు. నరసాపురం లోక్‌సభ ఎవరి పరమైతే రాష్ట్రం లోనూ అదే పార్టీ అధికారం చేజిక్కించుకుంటుందనే అభిప్రాయం ఉంది. ఈ సారి ఇక్కడ పోరు రసవత్తరంగా మారింది. తెలుగుదేశం , జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా భూపతిరాజు శ్రీనివాసవర్మ బరిలో ఉన్నారు. సుదీర్ఘ కాలంగా ఆయన బీజేపీలో కొనసాగుతున్నారు. పొత్తులో బాగంగా నరసాపురం సీటును బీజేపీకి కేటాయించారు. మరో వైపు వైసీపీ తరపున గూడూరి ఉమాబాల బరిలో ఉన్నారు. జిల్లాలోని వైసీపీ నాయకులే ఆమెకు టిక్కెట్ కేటాయింపుపై అవాక్కయ్యారు. మహిళకు టిక్కెట్ కేటాయిస్తారని ఎవరూ ఊహించలేదు. అందులోనూ ఉమాబాలకు టిక్కెట్ వస్తుందని వైసీపీలో ఏ ఒక్కరూ అంచనా వేయలేకపోయారు. ఇప్పుడు నరసాపురం లోక్ సభలో తెలుగుదేశం కూటమి, వైసీపీల మధ్యే ప్రధాన పోటీ నెలకొంది.

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

పొత్తులో బీజేపీ మూడో సారి

పొత్తులో ఉన్నప్పుడు నరసాపురం లోక్‌సభ ఇదివరకే రెండు పర్యాయాలు బీజేపీకి కేటాయించారు. ఒకసారి కృష్ణంరాజు బీజేపీ తరపున పోటీచేసి నెగ్గారు. తర్వాత గోకరాజు గంగరాజు భారీ ఆధిక్యతతో విజయం సాధించారు. తెలుగుదేశం-జనసేనతో పొత్తు కుదుర్చుకున్న బీజేపీ ఇప్పుడు మూడోసారి నరసాపురం సీటును దక్కించుకుంది. ఈసారి శ్రీనివాస్ వర్మకూడా భారీ ఆధిక్యతతోనే విజయం సాధిస్తారంటూ ఆ పార్టీ ధీమాతో ఉంది. కూటమి అభ్యర్థులు, నాయకులు సంపూర్ణ సహకారమందిస్తున్నారు. మరోవైపు ప్రతి నియోజకవర్గంలోనూ బీజేపీ శ్రేణులు ప్రత్యేకంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఇంటింటా తిరుగుతున్నారు.

మహిళ సెంటిమెంట్ ?

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ సెంటిమెంట్‌ను ఈ సారి ప్రయోగించింది. గూడూరి ఉమాబాలకు టిక్కెట్ ఇచ్చింది. పార్టీ ఓటు బ్యాంకు ఆమెకు కలసి వస్తుందని ఆ పార్టీ నాయకులు నమ్ముతున్నారు. రెండు ప్రధాన పార్టీల ఎంపీ అభ్యర్థులదీ భీమవరం కావడం విశేషం. పార్టీ శ్రేణులకు ఉమా బాల పెద్దగా పరిచయం లేదు. జిల్లాలోనూ రాజకీయంగా పెద్దగా పర్యటించిందీ లేదు. జిల్లా మహిళా అధ్యక్షురాలిగా వ్యవహరించారు. అదికూడా పెద్దగా పార్టీ శ్రేణ లకు తెలియదు. టిక్కెట్ ప్రకటించగానే పార్టీ శ్రేణులు ఒక్కసారిగా అవా క్కయ్యాయి. ప్రజలకు పరిచయం లేని వ్యక్తిని తెరపైకి తెచ్చారంటూ అంతా విస్మయం చెందారు. అయితే పార్టీ అధిష్ఠానం వద్ద మాత్రం ఉమాబాలకు పట్టు ఉంది. ఆ కోణంలోనే టిక్కెట్ లభించింది. స్థానికంగా పార్టీ బలమే ఉమాబాలకు అండగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థుల బలం పైనే ఆధారం

కూటమి తరపున పోటీ చేస్తున్న శ్రీనివాసవర్మకు వైసీపీ అభ్యర్థి ఉమాబాలకు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు కీలకం కానున్నారు. వారి విజయ అవకాశాలపైనే లోక్‌సభ స్థానం గెలుపు ఆధార పడి ఉంది. కూటమి తరపున ఉండి, పాలకొల్లు , ఆచంట, తణుకులో తెలుగుదేశం అభ్యర్థులు పోటీపడుతున్నారు. భీమరవం, తాడేపల్లిగూడెం, నరసాపురంలో జనసేన అభ్యర్థులు బరిలో నిలిచారు. వైసీపీ తరపున అభ్యర్థులు ఒంటరిగానే పోటీ చేస్తున్నారు. ఎవరికి వారే తమదే గెలుపు అంటూ లెక్కలు వేసుకుంటున్నారు.

పోటీలో ఉన్న అభ్యర్థులు

1.గూడూరి ఉమాబాల	వైసీసీ
2.భూపతిరాజు శ్రీనివాసవర్మ	బీజేపీ
3.బ్రహ్మానంద రావునాయుడు	కాంగ్రెస్
4.సిర్రా రాజు	బీఎస్పీ
5.ఓలేటి నాగేంద్ర కృష్ణ	జైభీమ్‌రావ్ భారత్
6.పూర్ణిమ గంజి	రిపబ్లికన్ పార్టీ
7.లీలా రామనరేంద్ర మన్నె	పిరమిడ్ పార్టీ
8.అడబాల శివ	స్వతంత్ర
9.అద్దేపల్లి వెంకట సుబ్బారావు	స్వతంత్ర
10.ఆదినారాయణ దుప్పనపూడి	స్వతంత్ర
11.ఆనంద్ చందులాల్ జాస్తి	స్వతంత్ర
12.ఉందుర్తి ప్రసన్న కుమార్	స్వతంత్ర
13. కేత శ్రీను	స్వతంత్ర
14.గేదెల లక్ష్మణరావు	స్వతంత్ర
15.గొట్టుముక్కల శివాజీ	స్వతంత్ర
16.నల్లి రాజేష్	స్వతంత్ర
17.బలగం నాయకర్	స్వతంత్ర
18.మేడపాటి వరహాల రెడ్డి	స్వతంత్ర
19.రామ దుర్గాప్రసాద్ తోలేటి	స్వతంత్ర
20.రుక్మిణి	స్వతంత్ర
21.శేఖర్‌బాబు అద్దంకి	స్వతంత్ర

వైసీపీలో ఉక్కబోత

వాస్తవానికి నర్సాపురం లోక్‌సభ పరిధిలో ఈసారి వైసీపీ ఎదురీదుతోంది. ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రజా వ్యతిరేకతను చవిచూస్తున్నారు. అభివృద్ధి లేదు. ప్రాజెక్టలు పెండింగ్‌లో పడిపోయాయి.మౌలిక వసతులు కల్పనలో వైసీపీ ప్రభుత్వం విఫలమైంది. అధికార పార్టీ అభ్యర్థులను అవినీతి వెంటాడుతోంది. ప్రజా వ్యతిరేకతలను చవిచూస్తున్నారు. ఆ ప్రభావం లోకసభ అభ్యర్థిపైనా పడుతోంది. అయితే సంక్షేమ పథకాలు, ఎన్నికల్లో డబ్బుతో నెగ్గుకొచ్చేస్తామంటూ విశ్వాసంతో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులున్నారు. ఆ కోణంలోనే ఎంపీ అభ్యర్థి నెగ్గుకు వస్తుందన్న అంచనాలు వేసుకుంటున్నారు.

లోక్‌సభపై కూటమి పట్టు

నరసాపురం లోక్ సభ పరిధిలో కూటమి పట్టు బిగిస్తుంది. ఎంఎల్ఏ, ఎంపీ అభ్యర్థుల ప్రకటనలో తొలుత కొంతజాప్యం జరిగింది. అప్పటిలో కూటమి శ్రేణులు కొంత మీమాంసలో పడ్డారు. పొత్తులు కుదిరాక అభ్యర్థుల ప్రకటన తరువాత నర్సాపురం లోక్‌సభ పరిధిలోని అన్ని నియోజకవర్గాలోనూ కూటమి ఊపందుకుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులందరూ ఒక్కటయ్యారు. నియోజకవర్గ స్థాయిలోనూ కూటమి నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు అధినాయకత్వాలు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. అన్ని నియోజకవర్గాల్లోనూ కూటమి నాయకులు మూకుమ్మడిగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు.


ఎవరి బలమెంత?





- కూటమి ఉమ్మడి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తొలినుంచీ భార తీయ జనతాపార్టీలో ఉన్నారు. సుదీర్ఘకాలం జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా సేవలందించారు. ఇప్పుడు కూటమి అభ్యర్థులు, నాయకులు, పార్టీ శ్రేణులు పూర్తి సహకారమందిస్తున్నాయి. ఇప్పటికే చంద్ర బాబు, పవన్ కల్యాన్‌లు జిల్లాలో రెండు పర్యాయాలు పర్యటించారు, శ్రీనివాస్ వర్మను నెగ్గించాలని కోరారు. ఇది కూడా వర్మపై ప్రజల్లోసాను కూలత పెంచింది. మరో వైపు ఈనెల 11న అమిత్ షా భీమవరం రానున్నారు. రోడ్‌షో నిర్వహిస్తారు. అదికూడా శ్రీనివాస్ వర్మపై గెలపుకు దోపదపడనుంది. ఎన్నికల వ్యయంలోనూ పార్టీ సహకారమందించింది. నర్సాపురంలో గెలిచి తీరాలన్న తలంపుతో బీజేపీ నాయకత్వం ఉంది.
- వైసీపీ ఎంపీ అభ్యర్థి ఉమాబాలకు వైసీపీ అధిష్ఠానం ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. టిక్కెట్ దక్కించుకోవడంలోనూ అధిష్ఠానం మద్దతు వల్లే సాధ్యపడింది. జిల్లా నాయకులతో పెద్దగా సఖ్యత లేకపోయినా అధిష్ఠానం ఆదేశాలతో వైసీపీ అభ్యర్థులంతా ఇప్పుడు ఉమాబాల కోసం పనిచేస్తున్నారు. మరోవైపు సామాజిక వర్గ కార్డును తెరపైకి తెస్తున్నారు. శెట్టి బలిజ సామాజిక వర్గమంటూ ఆత్మీయ సమావేశాల్లో చెప్పుకొస్తున్నారు. ఆ వర్గం ఇప్పుడు మద్దతు ఇస్తుందని పార్టీ విశ్వసిస్తోంది. రెండుసార్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జిల్లాలో పర్యటించారు. సభల్లో వైసీపీ ఎంపీ అభ్యర్థిగా ఉమా బాలను పరిచయం చేశారు. అయితే పార్టీపైనా, ప్రభుత్వంపైనా ఉన్న వ్యతిరేకత ఇప్పుడు ఉమాబాలనూ వెంటాడుతోంది,

మేనిఫెస్టో వార్ !



వీటిచుట్టూనే అన్నిపార్టీల ప్రచారం
కూటమి హామీలవైపు కదులుతున్న జనం
వైసీపీకి ఇదే అన్నిచోట్ల భారీ షాక్
ఆసక్తి కనబరుస్తున్న సామాన్య జనం
నేతల ప్రసంగాలు అన్ని దీని చుట్టూనే

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ప్రజల మదిలో హత్తుకుపోయేలా పదిమంది అనుకూలత సాధించేలా ఎన్నికల వేళ మేనిఫెస్టోలు రూపు దిద్దుకుంటాయి. ఏది చెడ్డో, ఏది మంచో ఇంతకు ముందు పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈసారి ఇటు కూటమి మేనిఫెస్టో, అటు వైసీపీ మేనిఫెస్టో ప్రజల నోట నానుతున్నాయి. ఈ రెండింటిని బేరీజు వేసుకునే క్రమంలోనే ఓట్ల పండుగ వైపు సాగుతున్నారు. హామీలు రెండింటిని పరిశీలించిన దరిమిలా కూటమివైపే మొగ్గు చూపు తున్నట్టు కనిపిస్తోంది.గడిచిన ఐదేళ్లల్లో కొన్ని పథకాలు అమలు కాగా మరెన్నో పథకాలు మాయం అయ్యాయి. కొన్నివర్గాలకు మాత్రమే ప్రభుత్వ పరమైన సాయం అందగా ఇంకెందరికో రిక్తహస్తాలే. ఇప్పుడు తెలుగుదేశం అధినేత చంద్రబాబు, సీఎం జగన్, జనసేన అధిపతి పవన్‌కల్యాణ్ నోట మేనిఫెస్టోల్లో ఉన్న హామీలనే తేడా చూపించి మరీ అస్త్రాలు విసురుతున్నారు. ఎన్నికలకు ముందుగానే ఆరోపణలు, విమర్శలు అన్ని ఈ మేనిఫెస్టోల చుట్టూనే తిరుగుతున్నాయి.జనం కూడా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆక్వాకు తగ్గింపు రేట్లలో విద్యుత్, కనీస మౌలిక సదుపాయాలు, ఆర్థికపరమైన అంశాలు అన్నింటిలోనూ నేరుగానే స్పందిస్తుండడం ఈ ఎన్నికల్లో మరో విశేషం.

మహిళలకు నెలకు రూ.1500

మహిళా గ్రూపులు అన్నింటికి ఇప్పటివరకు తామే రుణాలు ఇస్తున్నట్టు, తాము చెప్తేనే బ్యాంకులు అంద జేస్తున్నట్టు వైసీపీ మహిళా గ్రూపులపై వైసీపీ పెత్తనం చేస్తూ వచ్చింది. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల సభలకు మహిళా గ్రూపులే కూలీ అవుతారమెత్తాల్సి వచ్చింది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు తాము అధికారంలోకి వసే ప్రతి మహిళకు రూ.1500 ఇస్తామని కూటమి తన మేనిఫెస్టోలో ప్రకటించింది. గడిచిన మూడునెలల క్రితం వరకు ఉన్న అనుకూలత కంటే ఈ వరంతో రెండింతలు మేర మద్దతు పెరిగినట్టు కూటమి అంచనా వేస్తోంది. మారు మూల పల్లెల్లో కూడా ఇది దూసుకుపోయింది. మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంతో పాటు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా వారిని అమితంగా ఆకట్టుకుంటున్నది.

ఆరోగ్య బీమా కీలకం

కూటమి విడుదల చేసినా మేనిఫెస్టోలో నిరుద్యోగుల దగ్గర నుంచి రూ.25 లక్షల ఆరోగ్య బీమా వరకు కొందరిని కదిలిస్తున్నాయి. గోదావరి జిల్లాలతో సహా అన్ని ప్రాంతాల్లోనూ రూ.25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ఇప్పుడు అన్ని వర్గాలను ఆలోచింప చేస్తోంది. వైసీపీ హయాంలో ఆరోగ్యశ్రీ సేవలు మందగించడం, సకాలంలో వైద్యం అందకపోవడం, కొన్నిసార్లు ఆస్పత్రులు బిల్లులు కోసం పట్టుపట్టడం వంటి ఆటంకాలు ఎన్నో కనిపిస్తూ వచ్చాయి. ఇప్పుడు హెల్త్ ఇన్సూరెన్స్ కూటమికి కలిసొచ్చేదిగా మారగా, వైసీపీకి మైనస్ పాయింట్లు పడుతున్నాయి.

పెన్షన్ నాలుగు వేలు..

అధికారంలోకి వస్తే పెన్షన్ రూ.3 వేలు చేస్తామని చెప్పిన వైసీపీ దప దఫాలుగా పెంచుకుంటూ ఐదేళ్లకు మూడు వేలు చేసింది. దీనిపై లబ్ధిదారులు పెదవి విరుస్తూను వచ్చారు. టీడీపీ మేనిఫెస్టోలో అవ్వా తాతలకు ఇచ్చే సామాజిక పెన్షన్లను రూ.4 వేలు పెంచి ఇస్తానని ప్రకటించింది. దివ్యాంగులకు ఆరువేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.10 వేలు ఇవ్వనున్నట్టు తెలిపింది. ఇది వైసీపీకి పెద్ద షాకే ఇచ్చింది. ఇది వృద్ధుల్లో ఆనందాన్ని ఇచ్చేదిగా ఉండడంతో పాటు టీడీపీకి బాగా కలిసొచ్చే అంశమని విశ్లేషకుల అంచనా.

ఆలోచనలో పడ్డ వలంటీర్లు

ఇప్పటివరకు వైసీపీ వలంటీర్లను తమ కార్యకర్తలుగానే ప్రకటిస్తూ ప్రభుత్వ పరంగా మాత్రం వారి సేవలను క్షేత్రస్థాయికి చేర్చింది. వలంటీర్ల వ్యవస్థకు కూటమి వ్యతిరేకమంటూ ప్రచారం సాగగా, కూటమి మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్లకు నెలకు రూ.10 వేల గౌరవవేతనం ఇస్తామని, పింఛన్‌తో సహా మిగతావన్నీ పేదల ఇళ్లకే వీరి ద్వారానే చేరతాయంటూ ప్రకటించింది. అప్పటివరకు వలంటీర్లు వైసీపీ బెదిరింపులకు కాస్తంత తలొగ్గి వారి డైరెక్షన్‌లోనే వెళ్ళేవారు. కాని పదిహేను రోజులుగా జిల్లాలోని వేలాదిమంది వలంటీర్లు సైలెంట్ అయ్యారు. రాజీనామా చేయకుండా నిలబడ్డారు.

అభివృద్ధి..సంక్షేమం వైపే..

నవరత్నాలతోనే రాష్ట్రం రూపురేఖలు మార్చేశామంటూ వైసీపీ తన మేనిఫెస్టోలో గొప్పలు చెప్పుకుంది. కులాలవారీగా ఇచ్చే ఆర్థిక సాయాలను కాస్త పెంచింది. ఈ ఐదేళ్లల్లో సామాజిక వర్గాల ప్రాధాన్యతగా కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసినా ఆయా కార్పొరేషన్‌ల ద్వారా సామాజికవర్గాల మద్దతును కూడకట్టడంలో వైఫల్యం చెందింది. ఇదంతా కూటమికి కొలిసొచ్చేదిగానే మారింది. కాపు సామాజిక వర్గం బలంగా ఉన్న ఏలూరు, కైకలూరు, ఉంగుటూరు వంటి నియోజకవర్గాల్లో తీవ్ర ప్రభావితం చేస్తోంది. గౌడ, యాదవ, శెట్టిబలిజ సామాజికవర్గాల్లో పెనుమార్పులు వచ్చి పడ్డాయి. ఇప్పటివరకు సామాజికవర్గ పరంగా తమను ఎలా అణచివేశారో బహిరంగ వేదికలపై కూటమి విడమర్చి చెబుతున్నట్టుగా ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేశారు. దళిత వర్గాలన్ని ఒకటికి రెండు సార్లు తమంతట తాముగా చర్చించి, సంప్రదించి గత నిర్ణయాలను పునఃపరిశీలన చేయడంతో వైసీపీ వర్గాల్లోనూ కలవరం రేగుతోంది.

సీఎం సభలు పలుచనే..

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పటికే సీఎం జగన్ ఏలూరులో ప్రచార సభ నిర్వహించారు. ఏలూరులో జరిగిన సీఎం సభ పేలవంగా సాగింది. ప్రత్యేకించి 2014 నాటి చంద్రబాబు మేనిఫెస్టోను ప్రస్తావిస్తూ దాంట్లో ఒక్కటి కూడా అమలు అయ్యిందా అంటూ పదేళ్ల నాటిదాన్ని ప్రస్తావించి జనం జవాబు కోరడం బోరు కొట్టించింది. తాజాగా వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టోతో జనాన్ని ఆకట్టుకోలేక పోయారు. సీఎం జగన్ ప్రసంగం సాగినంత సేపు తెలుగు దేశం, వైసీపీ మేని ఫెస్టోలను చూపిస్తూనే సాగింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ గణపవరం, కైకలూరు, కొయ్యలగూడెం సభల్లోనూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు దెందులూరు ప్రచార సభలోనూ మేనిఫెస్టో ప్రస్తావించినప్పుడు జనం నుంచి స్పందన దక్కింది. హర్షధ్వానాలతో మేనిఫెస్టోకి మద్దతు పలికారు.

ఎస్ఈబీ దాడులు ..13 కేసులు నమోదు


నూజివీడులో ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం

ఏలూరు క్రైం, మే 6 : ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు జిల్లా ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్ర రావు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ఎస్ఈబీ బృందాలు దాడులు నిర్వహించాయి. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో సారా, మద్యం, గంజాయి, నగదు అక్రమ రవాణా జరుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా సోమ వారం జిల్లాలోని చింతలపూడి, భీమడోలు, జంగారెడ్డి గూడెం, నూజివీడు, పోలవరం, ఏలూరు, కైకలూరు ఎస్ఈబీ పోలీస్ స్టేషన్ అధికారులు, చెక్‌పోస్టుల సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు.సారా తయారీ, విక్రయ దారులపై 2 కేసులు నమోదులు చేసి వారి నుంచి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. 1500 లీటర్ల బెల్లపుఊట ధ్వంసం చేసి కేసు నమోదు చేశారు. డ్యూటీ పెయిడ్ లిక్కర్ కల్గి ఉన్నవారిపై 9 కేసులు నమోదు చేసి 58.17 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ కింద ఒక కేసు నమోదు చేసి 103.2 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.13 కేసులలో 11 మంది వ్యక్తులను అరెస్టు చేశారు.మిగిలిన వారిని అరెస్టు చేయాల్సి ఉంది. ఆరు ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించి 14 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

కూటమితోనే మంచిరోజులు

టీడీపీ-జనసేన-బీజేపీ కొవ్వూరు అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు


తాడిపూడిలో ఎన్నికల ప్రచారంలో ముప్పిడి వెంకటేశ్వరరావు

తాళ్లపూడి, మే 6: కూటమితోనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ మారుతుందని, టీడీపీ-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.సోమవారం తాళ్లపూడి మండలంలోని తాడిపూడిలో జనసేన మండ లాధ్యక్షుడు గంటా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకా లను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థినైన తనకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి కమలం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దెందులూరి రాజేష్, ఈతా బాస్కర్, వెలుగుల వాసు, మహేష్, ఈతారాజు తదితరులు జనసేన పార్టీలో చేరారు. వారికి ముప్పిడి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాళ్లపూడిలో టీడీపీ మండలాధ్యక్షుడు నామన పరమేశ్వరరావు ఆధ్వర్యంలో నాగిశెట్టి లక్ష్మీ నారాయణ, బండారు సత్తిబాబు, శ్రీను, మొదలవలస రవి, పులవర్తి శేఖర్, గురుగుబెల్లి హరి తదితరులు టీడీపీలో చేరారు. అల్లూరి విక్రమాదిత్య, నామా నరేంద్ర, చెన్నా సత్యనారాయణ, తిరుమలశెట్టి కృష్ణ, తిరుమలశెట్టి రామ్మూర్తి, కాకర్ల సత్యేంద్ర, నామన బూరయ్య, అయితం మణికంఠ, ఉప్పులూరి చిరంజీవి, కొప్పాక విజయ్‌కుమార్, దేవన సత్య నారాయణ, చలపాటి ప్రకాష్, కొప్పాక కోటేశ్వ్‌స్, భీమ రాజు, జక్కుల శ్రీను, దుగ్గిరాల శ్రీనివాస్, గన్నిన సత్తిబాబు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ముప్పిడి

కూటమితోనే పోలవరం అభివృద్ధి

» పోలవరం కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు



స్వర్ణవారిగూడెంలో ప్రచారం చేస్తున్న చిర్రి బాలరాజు

జీలుగుమిల్లి, మే 6 : కూటమి గెలుపుతోనే పోలవరం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, తనతో పాటు ఏలూరు ఎంపీ కూటమి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్‌ను గెలిపించాలని కూటమి పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు కోరారు. సోమవారం మండలంలో స్వర్ణవారిగూడెం, ములగలంపల్లి, దిబ్బగూడెం, రైతుగూడెం, పి.అంకంపాలెం, కామయ్యపాలెం, వంకవారిగూడెం, మడకంవారిగూడెం, పండువారిగూడెం, తబిసవారిగూడెం, చీమలవారిగూడెం, బర్రింకలపాడు జీలుగుమిల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ప్రజలతో మమేకమయ్యారు. కూటమి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాలు మారుతాయన్నారు. గిరిజన ప్రాంతాల్లో వరదలకు కొట్టుకపోయిన కల్వర్టులు, వాగులు, రోడ్ల నిర్మాణం, ప్రతీ పేద గిరిజనుడికి పక్కా ఇళ్ల నిర్మాణం జరగాలనే ఉద్దేశ్యంతో ప్రజలు అభివృద్ధి చేసే కూటమి అభ్యర్థుల్ని ఎన్నుకోవాలన్నారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల జనసేన, టీడీపీ పార్టీల అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, మాజీ జెడ్పీటీసీ బాసిన రాజబాబు, కూటమి నాయకులు అక్కిశెట్టి బలరాం, సరిపల్లి సత్యనారాయణరాజు, ఎంపీటీసీ నాలి శ్రీను, బండారు ధనయ్య, ఎడ్లపల్లి శేషగిరి ఉన్నారు.

నూతన డీజీపీని కలసిన జిల్లా అధ్యక్షులు



నూతన డీజీపీని కలసిన పోలీసు అధికారుల సంఘ నాయకులు

ఏలూరు క్రైం, మే 6 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్‌కుమార్ గుప్తా సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టడంతో ఆయనను మర్యాదపూర్వకంగా రాష్ట్ర పోలీస్ అసోసియేషన్, జిల్లా పోలీసు అధికారుల సంఘ అధ్యక్షుడు నాగేశ్వరరావు కలిశారు. డీజీపీకి పుష్పగుచ్ఛం, పూలమొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు జిల్లా పోలీసు అధికారుల సంఘ అధ్యక్షుడు ఆర్.నాగేశ్వరరావు, రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు, సీఐడీ అధ్యక్షులు జి.అక్కిరాజు, గవర్నమెంట్ రైల్వే అధ్యక్షులు కె.సుబ్బారావు, రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పూర్ణచంద్రరావు పలువురు పాల్గొన్నారు.

శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి : ఏఎస్పీ

ఏలూరు క్రైం, మే 6 : సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు శాఖల అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు సూచించారు. ఎస్ఈబీ రాష్ట్ర కమిషనర్ ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్ఈబీ అధికారులు, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులతో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్లకు మద్యం సరఫరా, మద్యం షాపుల్లో విక్రయాలు, బార్ల అనధికార గొడౌన్లు, స్టోరేజీ పాయింట్లకు మద్యం తరలించడం వంటి వాటిపై సమీక్షించాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్, ఏలూరు డిపో మేనేజర్, ఏలూరు, వంగూరు, గౌతమి ఆగ్రో డిస్టలరీ అధికారులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలు టీడీపీలో చేరిక

ఏలూరు, టి.నరసాపురం, మే 6 (ఆంధ్రజ్యోతి): బొర్రంపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, గుండుబోయిన శ్రీనుల ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసీపీ నుంచి సోమవారం టీడీపీలో చేరారు. టీడీపీ పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేతవరం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామూర్తి ద్వారా మాజీ సర్పంచ్ వెలిది నాగబాబు ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలో 50 కుటుంబాలు చేరారు. వారికి తెలుగుదేశంపార్టీ ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే కూటమి మేనిఫెస్టోకి ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు తెలిపారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జంగాల సత్యనారాయణ, కుంబాల సత్యనారాయణ, నరసింహారావు, గుండె నాగరాజు, బొంతు సత్యనారాయణ పాల్గొన్నారు.

అరాచక పాలనకు ఓటుతోనే బుద్ధి చెబుతాం



విశ్రాంత ఉద్యోగులతో కలిసి కరపత్రాలను ప్రదర్శిస్తున్న చింతమనేని

పెదవేగి, మే 6: రాష్ట్రంలోని అరాచక పాలనకు ఓటుతోనే బుద్ధి చెబుతామని ఆల్ ఇండియా పెన్షనర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.పూర్ణచంద్రరావు అన్నారు. దుగ్గిరాలలో దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్‌ను ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల అసోసియేషన్ సభ్యులు కలిసి కూటమి విజయానికి తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పెన్షనర్లకు పీఆర్సీ, డీఏలు, జీపీఎఫ్, మెడికల్ బిల్లులకు రూ.30 వేల కోట్ల బకాయిలు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా జగన్ అరాచక కరపత్రాలను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం మాజీ అధ్యక్షుడు గురవయ్య, ఏపీ ఎన్జీవో సంఘం మాజీ రాష్ట్రకార్యదర్శి విజ్డమ్ చౌదరి, మాజీ ఉపాధ్యక్షుడు బి.చిరంజీవి, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

ఎన్నికలు పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలి : గన్ని

భీమడోలు, మే 6 : ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ అప్రమత్తంగా ఉంటూ, ప్రతి ఓటు కూటమికి పోలయ్యే విధంగా పనిచేయాలని టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు సూచించారు. సోమవారం భీమడోలు గ్రామంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి క్లస్టర్ యూనిట్ గ్రామ, బూత్ స్థాయి ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. గన్ని మాట్లాడుతూ ప్రతి గ్రామస్థాయి ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు అప్రమత్తంగా ఉండాలని పోలింగ్ రోజు ప్రతి బూత్‌లో పనివిభజన చేసుకుని పనిచేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. టీడీపీ కుటుంబ సభ్యులు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

ఉంగుటూరు, మే 6 :ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీలో బాదంపూడి,రావులపర్రు గ్రామాల నుంచి పలువురు జనసేన ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు సమక్షంలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రావులపర్రు నుంచి గండికోట రమణ, నక్కా కృష్ణమూర్తి తదితరుల నేతృత్వంలో చేరారు. బాదంపూడికి చెందిన పల్లి రాజేష్, మంగిన సురేష్, ఉడుమూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫత్తేపురంలో ధర్మరాజు సతీమణి ప్రచారం

నిడమర్రు మే 6 : ఉంగుటూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు గెలుపు కోసం నారీమణులంతా నడుం బిగించారు. ధర్మరాజు స్వగ్రామమైన ఫత్తేపురంలో ఆయన సతీమణి వసంతకుమారి ఆధ్వర్యంలో సుమారు 500 మంది మహిళలు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ధర్మరాజుకు అందరూ మద్దతుగా నిలవాలని కోరారు. గ్రామంలో తూర్పుగూడెం, బీసీ కాలనీలను సందర్శించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమెకు మహిళలు స్వాగతం పలికి హారతులిచ్చారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పొత్తూరి నరసింహరాజు, రుద్రరాజు కొండరాజు, పంచాయతీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.1.87 కోట్లు



హుండీల లెక్కింపు జరుపుతున్న సిబ్బంది

ద్వారకాతిరుమల, మే 6: ద్వారకాతిరుమల చిన్నతిరుమలేశునికి హుండీల లెక్కింపు ద్వారా గడచిన 20 రోజులకు రూ.1.87 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. ప్రమోద కల్యాణ మండప ఆవరణలో సోమవారం భద్రతా ఏర్పాట్ల నడుమ హుండీల ఆదాయం లెక్కించారు. హుండీల ద్వారా రూ.1,87,54,150 నగదుతో పాటు కానుకల రూపేణా 241 గ్రాముల బంగారం, 6.410 కేజీల వెండి లభించినట్లు ఈవో త్రినాథరావు తెలిపారు. రద్దయిన పాతనోట్లు రూ.500(21), 1000(1), 2000 (10)తో పాటుగా పలుదేశాల కరెన్సీ సైతం లభించింది.

నేత్రపర్వం.. ఏకాదశ రుద్రాభిషేకం

ద్వారకాతిరుమల, మే 6: క్షేత్రపాలకుడైన శివదేవుని ఆలయంలో సోమవారం మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. రాత్రి నంది వాహనంపై తిరువీధిసేవ భక్తులను అలరించింది.

ముగిసిన శ్రీనివాసుని కల్యాణోత్సవాలు

ద్వారకాతిరుమల, మే 6 : చినవెంకన్న క్షేత్రానికి దత్తత దేవాలయమైన లక్ష్మీపురం శ్రీనివాసుని కల్యాణ మహోత్సవాలు సోమవారం రాత్రి జరిగిన విశేషకార్యక్రమాలతో ముగిశాయి. యాగశాలలో హోమాది క్రతువులను జరిపారు. సాయంత్రం ఆలయ ఆవరణలో ద్వాదశకోవెల ప్రదక్షిణలను, రాత్రి శ్రీపుష్పయాగోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

వైసీపీని ఓడించేందుకు సిద్ధం

» ఏలూరు ఎంపీ కూటమి అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్
» కొవ్వలిలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు బ్రహ్మరథం
» వైసీపీ ఎంపీటీసీతో పాటు వేలమంది టీడీపీలో చేరిక
» నెరుసు వెంకటసుబ్బయ్య యాదవ్‌తో పాటు యాదవ సంఘం నేతలకు టీడీపీ తీర్థం





కొవ్వలి మోటార్ సైకిల్ ర్యాలీలో ఎంపీ అభ్యర్థి పుట్టా

తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వైసీపీ నాయకులు

దెందులూరు, మే 6 : వైసీపీని చిత్తుగా ఓడించి ఇంటికి పంపేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేనితో పాటు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఏలూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్ అన్నారు. సోమవారం కొవ్వలిలో చింతమనేనితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వలికి చెందిన వైసీపీ ముఖ్యనేత, సహకార బ్యాంకు మాజీ అధ్యక్షుడు ఆత్కూరి సునీల్‌రాజాతో పాటు సతీమణి అధికార పార్టీ ఎంపీటీసీ ఆత్కూరి లక్ష్మీసరోజిని టీడీపీలో చేరారు. కొవ్వలి యాదవ్‌నగర్‌లో యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షుడు, వైసీపీ నేత నెరుసు వెంకట సుబ్బయ్యయాదవ్, కొవ్వలి మాజీ ఉపసర్పంచ్ మాగంటి వెంకటేశ్వరావు, వైసీపీ నేతలు మల్లవరపు రంగారావు, కట్టా కృష్ణతో పాటు పలువురు యాదవ్ సంఘం నేతలు, వైసీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నేతలు పెద్దఎత్తున ఆయా చోట్ల సుమారు వెయ్యిమంది వరకు టీడీపీలో చేరారు. మాల మహాసేన నేతలు అబ్బూరి అనిల్, కార్తిక్‌తో పాటు పలువురు దళిత సంఘం నేతలు, నియోజకవర్గ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కొవ్వలి గ్రామానికి వచ్చి ఎంపీ మహేష్ యాదవ్‌కు మద్దతు ప్రకటించారు. అనంతరం జనసేన నేతలు ఘంటశాల వెంకటలక్ష్మి, కొఠారు ఆదిశేషులతో కలిసి వారిద్దరూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కొవ్వలిలో మోటార్ సైకిల్‌పై ప్రచారం

కొవ్వలి గ్రామంలో జిల్లా యాదవ్ సంఘం అధ్యక్షుడు నెరుసు వెంకట సుబ్బయ్యయాదవ్ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పచార రథంపై టీడీపీలో చేరిన సునీల్ రాజాతో కలిసి ప్రచారం చేశారు.

పోతునూరు, దోసపాడుల్లో భారీ గజమాలతో స్వాగతం

పోతునూరు, దోసపాడు గ్రామాల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు అడుగడుగున ప్రజలు పూలతో స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి మద్దతు తెలిపారు. బీజేపీ నేతలు మండూరి బుజ్జిగోపాల్, టీడీపీ మండల నేతలు మాగంటి నారాయణప్రసాద్, ఎం.నాని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమితోనే గ్రామాభివృద్ధి

» చింతలపూడి కూటమి అభ్యర్థి రోషన్‌కుమార్



కొండగూడెంలో కూటమి నాయకుల ఇంటింటా ప్రచారం (ఇన్‌సెట్‌లో) విక్టరీ చూపుతున్న సొంగా

కామవరపుకోట, మే 6 : కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమని చింతలపూడి కూటమి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ తెలిపారు. సోమవారం కామవరపు కోట మండలంలో వడ్లపల్లి, తాడిచెర్ల, కొత్తూరు, రామన్నపాలెం, ఉప్పలపాడు, కామవరపుకోట తదితర గ్రామాల్లో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. జగన్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తీరాలంటే సైకిల్‌గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. మండుటెండను సైతం ప్రజలు లెక్కచేయకుండా అధిక సంఖ్యలో ప్రజానీకం పాల్గొనడం విశేషం. మహిళలు హారతులు ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళీరామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, కూటమి నేతలు జుజ్జూరి బాబ్జి, పసుమర్తి పార్థసారథి బాబు, డోలా విజయ్, మద్దిపోటి నాగేశ్వరరాంబాబు, ఖాన్‌వజీర్, వేముల హనుమంతు, జాలపర్తి రాంబాబు, చవల కొండల రావు, షేక్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

కూటమి నేతలు ఇంటింటా ప్రచారం

వచ్చే ఎన్నికల్లో కూటమి ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా వ మహేష్ కుమార్‌యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ విజయాన్ని కోరుతూ టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు గ్రజీ గ్రామాల్లో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల బ్రోచర్లను అందజేస్తూ వాటి ప్రయోజనాలను వివరించారు. కూటమి నేతలు కోనేరు వెంకటసుబ్బారావు, గంటా సుధీర్, నెక్కలపు సూర్యనారాయణ. గంగాధరరావు నూతి రాటాలు, షేక్‌వల్లి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమితోనే జనరంజక పాలన

» ఉంగుటూరు కూటమి అభ్యర్థి పత్సమట్ల



వాకపల్లిలో ధర్మరాజుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

గణపవరం, మే 6: కూటమితోనే జనరంజక పాలన సాధ్యమని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు అన్నారు. సోమవారం గణపవరం మండలంలోని కోమర్రు. డీకే.వల్లి, మొయ్యేరు, ముప్పర్తిపాడు, వెంకట్రాజపురం, ఎస్.కొందేపాడు, మల్లపరాజుపేట, అప్పన్నపేట, పిప్పర, వల్లూరు, ముగ్గళ్ళ, ఏ.గోపవరం, కాశిపాడు తదితర గ్రామాల్లో రోడ్డుషో నిర్వహించి ప్రజలను ఓట్లను అభ్యర్థించారు. కూటమి మేనిఫెస్టోతో కలిగే ప్రయోజనాలు వివరిస్తూ ముందుకుసాగారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం చేపట్టిన సీఎం జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాల దివాళా తీయించారన్నారు. మహిళా టీడీపీ అధ్యక్షుడు ఇందుకూరి రామకృష్ణంరాజు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యాళ్ళ సుబ్బారావు, టీడీపీ నాయకులు కానుమిల్లి చంటి, ఆల్లూరి బదిరీనారాయణ, దాసం చిన్న, నందూరి గాంధీ, నందూరి పెదకాపు, పెనుమత్స అజయ్‌కుమార్ రాజు, జనసేన నాయకులు తోట శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

కూటమి విజయం ఖాయం

» ఏలూరు కూటమి అభ్యర్థి బడేటి చంటి



ఏలూరు 41వ డివిజన్‌లో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

ఏలూరు టూటౌన్, మే 6: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయం ఖరారైందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అన్నారు. 27వ డివిజన్ చొదిమెళ్ళలో ప్రజా సంకల్ప యాత్ర జరిగింది. ఇంటింటికి వెళ్లి సూపర్-6 పథకాలను ఆయన వివరించారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఏలూరు ఎమ్మెల్యే అభ్యర్థి చంటికి, పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్‌కు సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. రెడ్డి నాగరాజు, యడ్లపల్లి శివ, నాని, యడ్లపల్లి మహేష్, యడ్లపల్లి ప్రసాద్, వెంకటేశ్వరరావు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వలసలు

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది టీడీపీలోకి వైసీపీ కార్యకర్తల వలసలు కొనసాగుతున్నాయని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బడేటి చంటి అన్నారు. బడేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం 41వ డివిజన్‌కు చెందిన దుర్గారావు, గోపి, నాగరాజు, శ్రీను, రెడ్డి రమణ, ముల్లా రమేష్‌తో పాటు వందలాది మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. అనంతరం ఒకటో డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జి అమరావతి అశోక్ ఆధ్వర్యంలో లంబాడీ పేటకు చెందిన భూకే మాణిక్యం, నాగేశ్వరరావు, రంగమ్మ, రాముతో పాటు 200 మంది వైసీపీకి చెందిన కార్యకర్తలు టీడీపీలో చేరారు.

ఓటమి భయంతో వైసీపీ కుట్రలు

» ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా

ఏలూరుటూటౌన్, మే 6: ఓటమి భయంతో వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తుందని ఏలూరు కూటమి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌యాదవ్ అన్నారు. సోమవారం ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ లింగపాలెంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్‌పై దాడి జరిగిందని చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. శాంతియుతంగా టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పోలీసుల అనుమతితో సుమారు నాలుగువేల మందితో ర్యాలీ చేస్తున్నప్పుడు అటువైపుగా కావాలనే వైసీపీ ఎంపీ అభ్యర్థి తన కార్యకర్తలతో వచ్చాడన్నారు. ర్యాలీలో ఎటువంటి వివాదం తలెత్తకపోయినా తెల్లవారిన తరువాత సునీల్ విలేకరుల సమావేశంలో తనతో పాటు కార్యకర్తలపై కర్రలతో కొట్టి దాడి చేశారని ఆరోపించడం ఆశ్చర్య వేసిందన్నారు. నిజంగానే దాడి జరిగితే ఆదివారం రాత్రి దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. ఇదంతా వైసీపీ ఓడిపోతుందనే రాజకీయ డ్రామాలు ఆడుతున్నారన్నారు. టీడీపీ కూటమి అభ్యర్థిగా ఏలూరు ప్రజలు తనను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని వైసీపీ నాయకులకు అర్థమైందన్నారు. వైసీపీ నాయకులు అధినేత జగన్‌నే అనుసరిస్తున్నారని విమర్శించారు. ఓటమి భయంతో బురద జల్లటం మానుకోవాలని హితవు పలికారు. ఏలూరు నియోజకవర్గ ప్రజలంతా ఆలోచించి కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు.

నేడు 'ఆస్తమా'కు ఉచిత వైద్య పరీక్షలు

ఏలూరు ఎడ్యుకేషన్, మే 6 : ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరు ఆయుష్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో మంగళవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ఆస్పత్రి మేనేజర్ కాశీనాథ్ జాస్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఛాతీ, శ్వాసకోశ వైద్య నిపుణుడు డాక్టర్ వేగిరెడ్డి సుజేష్ నేతృత్వంలో పీఈఎఫ్ఆర్ టెస్టులు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు చేస్తారన్నారు. దగ్గు, ఉబ్బసం, నిమ్ము, పిల్లికూతలు, ఫ్లూ, గురక, ఆయాసం, దగ్గులో రక్తం పడటం, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఊపిరితిత్తుల్లో నీరు తదితర రుగ్మతలతో బాధపడుతున్నవారు ఈ శిబిరానికి హాజరుకావచ్చన్నారు. అలాగే ఆస్తమా గురించి అవగాహన కల్పిస్తారని వివరించారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 08812-227755, 63094 86868, 63094 87878లలో సంప్రదించాలని కోరారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ఏలూరు రూరల్, మే 6 : కంప్యూటర్ శిక్షణ ప్రతిఒక్కరికి అవసరమని వాసవీ జాగృతి ఇంటర్నేషనల్ ఫ్యాకల్టీ ఊటుకూరి కిరణ్‌కుమార్ అన్నారు. స్థానిక గాంధీస్కూల్లో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 2015 నుంచి ఇప్పటివరకు సుమారు ఎనిమిది వేలమంది విద్యార్థులకు ఫొటోషాప్, ఎంఎస్ ఆఫీస్, టాలీ తదితర తొమ్మిది కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ కాలం ముగిసే సమయానికి ప్రాక్టికల్స్ సొంతంగా చేసి పరీక్షలు రాసి ఉత్తీర్ణత అయితే ప్రతి ఒక్కరికి దేవదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆంధ్రజాతీయ మహావిద్యాలయం నుంచి సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఈవో రవిశంకర్, స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

27మంది వలంటీర్ల రాజీనామా

లింగపాలెం, మే 6: లింగపాలెం మండలంలో 27మంది వలంటీర్లు రాజీనామా చేశారని ఎంపీడీవో రాంబాబు తెలిపారు. మండలంలోని బోగోలుకు చెందిన 14మంది, కలరాయునిగూడెంలో 11, ధర్మాజిగూడెం సచివాలయం -1,సచివాలయం - 2లో ఒక్కొక్కరు చొప్పున వలంటీర్లు వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు చేస్తున్నట్టు తెలిపారన్నారు. వాటిని ఆమోదించామని ఎంపీడీవో తెలిపారు.

ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

పోలవరం, మే 6 : పోలవరం మండలంలో అందరికీ ఓటరు స్లిప్పులు అందకపోవడం వల్ల గందరగోళ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని రెవెన్యూ అధికారులు ఓటరు స్లిప్పులు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మంగిన కొండ డిమాండ్ చేశారు. సోమవారం పోలవరంలో సచివాలయం 2 వద్ద ఆయన మాట్లాడుతూ ఓటరు స్లిప్పులు అందకపోవడం వల్ల ఓటర్లు తమ ఓటు హక్కు ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్నాయో అనే సందిగ్ధంలో ఉన్నారన్నారు. ప్రతిఒక్కరికీ ఓటరు స్లిప్పులు అందజేయాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ టెన్త్ మెరిట్ విద్యార్థులకు చేయూత

ఏలూరు ఎడ్యుకేషన్, మే 6:ఎస్సీ, ఎస్టీ మెరిట్ విద్యార్థులకు చేయూతనందించే ప్రక్రియను ప్రారంభించినట్లు ఏపీ ప్రభుత్వ కస్తూరిబా, గాంధీ బాలికా విద్యాలయ(కేజీబీవీ)సంస్థ డైరెక్టర్ మధుసూదనరావు సోమవారం తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల నుంచి టాపర్లగా నిలిచిన బాల, బాలికలను ఇంటర్మీడియట్ నుంచి ఐఐటీ వంటి ఉన్నత విద్య వరకు ఉచిత విద్య, ఆర్థిక చేయూత నివ్వడం ద్వారా మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు తాను సంకల్పించానన్నారు. ఉద్యోగులను కలుపుకుని స్వచ్ఛందంగా వారందించే విరాళంతో నిధిని ఏర్పాటు చేసి, ఆ నిధులను ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లోని మెరిట్ విద్యార్థులకు వెచ్చించడానికి నిర్ణయించానన్నారు. స్పృహ ఎడ్యుకేషనల్ ఎంపవర్‌మెంట్ ట్రస్టు (సీట్)పేరిట చేపట్టిన కార్యక్రమానికి తొలుత పైలట్ ప్రాజెక్టుగా పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల నుంచి ఎస్సీ, ఎస్టీ మెరిట్ విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. ఈ ఏడాది టెన్త్ పరీక్షల్లో 525 మార్కులు సాధించి, చదువు కొనసాగించలేని విద్యార్థులకు ఈనెల 11న రాజమహేంద్రవరంలోని తిరుమల ఇనిస్టిట్యూషన్స్‌లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో వంద మార్కులకు నిర్వహించే 'సీట్ స్క్రీనింగ్ టెస్టు ద్వారా అర్హులను ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు ఆఫీసర్ల సంఘం జేఏసీ ఏలూరు జిల్లా ఛైర్మన్ ఎ.సర్వేశ్వరరావు 94408 28661లో, పశ్చిమ గోదావరి జిల్లా ఛైర్మన్ జి.మధుసూదన్ 63028 78872 నంబర్లలో సంప్రదించాలని కోరారు. తొలుత ఏలూరు పాతబస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్రైం వార్తలు

బైక్ నుంచి జారిపడి చిన్నారి మృతి

» తల్లిదండ్రులు, కుమారుడికి గాయాలు
» దుర్గమ్మ గుడికి వెళ్లొస్తుండగా ప్రమాదం



మృతి చెందిన హిమశ్రీ

ఏలూరు క్రైం, మే 6 : ఏలూరుకు చెందిన కె.కామరాజు, దుర్గమహలక్ష్మి దంపతులు తమ కుమారుడు మణికంఠ, కుమార్తె హిమశ్రీతో కలిసి మోటారు సైకిల్‌పై సోమవారం తెల్లవారుజామున విజయవాడ కనకదుర్గమ్మవారి దేవాలయానికి వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. తిరిగి ఏలూరు వస్తుండగా హనుమాన్‌జంక్షన్ సమీపంలో ట్యాంక్‌పై కూర్చున్న హిమశ్రీ (ఏడాదిన్నర) జారి కిందపడిపోయి మృత్యువాత పడింది. మోటారు సైకిల్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంతో కామరాజు, దుర్గామహలక్ష్మి, మణికంఠ గాయాల పాలయ్యారు. వీరందరిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేశారు. బాలిక మృత దేహాన్ని పరీక్షించి తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రైవేటు ఆసుపత్రి వైద్యం కోసం వారంతా సోమవారం మధ్యాహ్నం వెళ్లిపోయారు.

చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి

ఏలూరు క్రైం, మే 6 : ఒక వ్యక్తి పురుగుల మందుతాగి ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చాట్రాయికి చెందిన వినుకొండ యజ్ఞపుత్రరాజు (42) ఏకారణమో తెలియదు కాని పురుగుమందు తాగి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై చాట్రాయి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ఏలూరు క్రైం, మే 6 : వేగంగా వెళ్తున్న రైలు నుంచి ఒక గుర్తు తెలియని వ్యక్తి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏలూరు నిమ్మకాయల మార్కెట్‌యార్డు సమీపంలో రైల్వే గేటు వద్ద సుమారు 30 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు గల వ్యక్తి రైలు పట్టాలపై మృతి చెంది ఉన్నాడని రైల్వే పోలీసులకు సమాచారం అందింది. ఈ సమాచారం అందుకున్న ఏలూరు రైల్వే ఎస్ఐ డి.నరసింహారావు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ నంబూరి ఆదినారాయణ సంఘటనా స్థలానికి సోమవారం వెళ్లి పరిశీలించారు. మృతుడు 5.6 ఎత్తు కల్గి, కోలముఖం, సామాన్య దేహదారుఢ్యంతో ఉన్నాడు. మృతుని ఎడమచేతిపై 'మ' అనే హిందీ అక్షరంతో పచ్చబొట్టు ఉంది. సపోటా రంగు, నలుపు రంగుతో కూడిన పొడవు చేతుల చొక్కా, నీలం రంగు జీన్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. చేతికి స్టీలు కడియం ఉంది. ఇవి తప్ప అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని వివరాలు తెలిసిన వారు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ నంబూరి ఆదినారాయణ సెల్‌నెంబర్ 80740 55378కు సమాచారం అందించాలని వారు కోరారు.

కోళ్ల వ్యర్థాల వ్యాన్ పట్టివేత

ఏలూరు క్రైం, మే 6 : కోళ్ల వ్యర్థాలను చేపల చెరువులకు వినియోగించడానికి తీసుకువెళ్తున్న ఒక వ్యాన్‌ను ఏలూరు రూరల్ పోలీసులు పట్టుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వ్యాన్ డ్రైవర్ ఏలూరు రూరల్ మండలం తిమ్మారావుగూడెంనకు చెందిన నక్కా శ్రీనివాసరావు, వ్యాను యజమాని రాటాలు ఆదివారం రాత్రి ఏలూరు నగరంలోని కోళ్ల వ్యర్థాలను పలు చికెన్ షాపుల నుంచి సేకరించారు. చొదిమెళ్ళ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తూ చికెన్ వ్యర్థాలను గుర్తించారు. దీంతో వ్యానును స్వాధీనం చేసుకుని వారిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ చౌర్యం కేసులో ఒకరికి జరిమానా

ఏలూరు క్రైం, మే 6 : ఒక వ్యక్తి అక్రమ మార్గంలో విద్యుత్‌ను తన ఇంటికి, పశువుల పాకకు వినియోగిస్తున్నాడని జిల్లా ట్రాన్స్‌కో విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ వి.రవికుమార్‌కు అందిన సమాచారం మేరకు సిబ్బందితో జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి వెళ్లి సోమవారం తనిఖీలు నిర్వహించారు. రాయల గోపీ అనే వ్యక్తి తన ఇంటికి, పక్కనే ఉన్న పశువుల పాకకు అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తున్నట్లు గుర్తించారు. అతడిపై విద్యుత్ చౌర్యం కేసు నమోదు చేసి రూ. లక్షా 12 వేల 478 అపరాధ రుసుము, రూ.ఏడు వేల జరిమానా విధించారు. జిల్లాలో ఎవరైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రవికుమార్ హెచ్చరించారు.

అహ్మద్ బాషా మృతదేహం బంధువులకు అప్పగింత

పోలవరం, మే 6 : పోలవరం గ్రామంలో స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వీధి వద్ద గోదావరిలో ఆదివారం ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి ఓ వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే.. షేక్ అహ్మద్ బాషా మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్టు ఎస్ఐ పవన్‌కుమార్ సోమవారం తెలిపారు. మండలంలో ప్రతి ఒక్కరూ నదీ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నది రేవులు లోతు ఎక్కువతో పాటు ప్రవాహం వేగంగా ఉంటున్నందున స్నానాలకు ఉపక్రమించరాదని హెచ్చరించారు.



వినికిడి యంత్రాలు అందజేత

ఏలూరు కార్పొరేషన్, మే 6 : ఏలూరు హేలాపురి లయన్స్ క్లబ్ భవనంలో సోమవారం జిల్లా అధ్యక్షుడు మానేపల్లి రామారావు , లయన్స్ గవర్నర్ గట్టెం మాణిక్యాలరావు ఇరువురు వ్యక్తులకు వినికిడి యంత్రాలను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ నాయకులు జగన్మోహనరావు, మేకా శ్రీరామసురేష్, వంక రవీంద్రనాథ్, పంకజాక్షన్, కాకరాల వేణుబాబు, సుబ్బారావు, పాపారావునాయుడు, ఎంవీ ఎస్ రాజు, విజయభాస్కరరెడ్డి, సీహెచ్ సత్యనారాయణ, మాదిరెడ్డి బాబూజీరావు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల స్పెషల్

వలస ఓటర్లు ఎక్కడా..?

అభ్యర్థులు, నేతల ఆరా..



సార్వత్రిక ఎన్నికల సమరం ఊపందుకుంటుంది. పోలింగ్‌కు ఇంకా రెండు వారాల సమయం మాత్రమే ఉండడంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. విజయావకాశాలపై అధికార, ప్రతిపక్షపార్టీల గ్రామస్థాయి నాయకులు లెక్కలు వేసుకుంటున్నారు. ఎలాగైనా గెలవాలని భావించి ప్రతి ఓటును కీలకంగా తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో స్థానికంగా ఉపాధి లేక వలస బాట పట్టిన ఓటర్లపై దృష్టి సారించారు. గ్రామ స్థాయిలో నాయకుల నుంచి వలస ఓటర్ల సమాచారాన్ని సేకరించి పోలింగ్ నాటికి వారిని స్వగ్రామాలకు రప్పించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. శాసనసభతోపాటు పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో ప్రధాన పార్టీలు తమ అనుకూల ఓటర్ల వివరాలను స్థానిక నాయకులు ముఖ్య కార్యకర్తల ద్వారా తెలుసుకుని ఫోన్లో వారితో మాట్లాడుతూ పోలింగ్‌కు రావాలని కోరుతున్నారు. మండలంలోని అనేక గ్రామాల నుంచి వందల సంఖ్యలో ఉపాధి కోసం నగర, పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళారు. పోలింగ్ నాటికి వస్తారో రారో అన్న అనుమానంతో ముందస్తుగా వారి కోసం ఆరా తీస్తున్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా అది మనకు అనుకూలం అవుతుందన్న ఆశతో అభ్యర్థుల సూచనలతో అప్పుడే వలస ఓటర్లతో సంభాషణలు చేస్తూ వారు వచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. వలస ఓటర్లను ప్రసన్నం చేసుకుని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు రాయబారాలు నడుపుతున్నారు. ముదినేపల్లి మండలంలో సుమారు 49 వేల మంది ఓటర్లు ఉండగా, భవన నిర్మాణ రంగం, వ్యవసాయ పనులకు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాలకే కాక, వివిధ ప్రాంతాలకు కూలి పనులకు వెళ్లిన వారు సుమారు 3 వేల మంది ఉండొచ్చన్నది నాయకుల అంచనా. వలస ఓటర్లను పోలింగ్ నాటికి తీసుకొచ్చేందుకు అన్ని పార్టీల వారు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. **- ముదినేపల్లి / అత్తిలి**

బంధుమిత్రుల ప్రచారం

సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు సైతం ప్రచారం చేస్తున్నారు. భర్త కోసం భార్య ప్రచారం చేయడం సాధారణంగా కనిపిస్తుంది. ఈ ఎన్నికల్లో ఎక్కడెక్కడో ఉన్న బంధువులు కూడ ప్రచారానికి దిగేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల తరఫున వారి భార్యలు, కుమారులు, కోడళ్ళు, సమీప చుట్టరికం ఉన్న వాళ్ల ప్రచారంలో నడుం బిగించారు. భార్య ఒక బృందం, కోడలు మరొక బృందం, కుమారులు ఇంకో బృందంగా ఏర్పడి స్థానిక నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఐదేళ్లకోసారి అయన్ని గట్టెక్కించేందుకు.. పతి గెలుపే సతి ధర్మంగా శ్రమిస్తున్న ఆ ధర్మపత్నికి కూడ ఎన్నికలు సవాల్‌గా మారాయి.

- ముదినేపల్లి



కామినేని సమక్షంలో కూటమిలో చేరిన 200 మంది బీసీలు

ఎంపీటీసీ సహా 200 మంది కూటమిలో చేరిక

కైకలూరు, మే 6: సోమవారం ఉదయం కైకలూరు పట్టణ ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, పంచాయతీ 3, 5 వార్డు సభ్యులు గిరి నాగకుమారి, పిచికల లక్ష్మీ శివ రమ్యతో పాటు పలువురు కూటమి తీర్థం పుచ్చుకున్నారు. అలాగే అలపాడు గ్రామంలో బీసీ సామాజిక వర్గాల నుంచి 200 మంది కార్యకర్తలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. అలాగే రామవరంలో 35 మంది వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వీరందరికి కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ ఇప్పటికే వైసీపీలో గెలుపొందిన జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పెద్దఎత్తున కూటమి తీర్థం తీసుకోవడం కార్యకర్తల్లో రోజు రోజుకి ఉత్సాహం పెరుగుతుంది. ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ ఎన్నికల వరకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, పారిశ్రామికవేత్త మన్నె సుబ్రహ్మణ్యం, పులవర్తి శ్యాం, జనసేన, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

మండవల్లిలో పోలీస్ కవాతు

మండవల్లి, మే 6: మండవల్లిలో సోమవారం సాయంత్రం పోలీసులు కవాతు నిర్వహించారు. కైకలూరు రూరల్ సీఐ కృష్ణకుమార్ మండవల్లి ఎస్సై రామచంద్రరావు ఆధ్వర్యంలో మండవల్లిలో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసు, నాగాలాండ్ రిజర్వ్ పోలీసు దళాలతో ఫుట్ పెట్రోలింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండవల్లి ఎస్సై సీహెచ్ రామచంద్రరావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా పక్షపాతం లేకుండా వినియోగించుకునే రీతిలో చర్యలను తీసుకుంటున్నామని అన్నారు. పోలింగ్ స్టేషన్ దగ్గర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు చేసుకోకుండా చర్యలు చేపడతామన్నారు. గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కల్గిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

క్రైం వార్తలు

సెబ్ దాడులు.. భారీగా మద్యం స్వాధీనం

నూజివీడు టౌన్, మే 6: నూజివీడు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో అనధికారికంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీన పరుచుకున్నట్టు ఎస్ఈబీ సీఐ వెంకటరమణ తెలిపారు. నూజివీడు మండలం బత్తులవారి గూడెం గ్రామ పరిధిలో నూజివీడు - మైలవరం రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో బైక్‌పై తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. జి.కొండూరు మండలానికి చెందిన డి.పవన్‌కుమార్ తన ద్విచక్ర వాహనం పై 576 బాటిళ్ళ మద్యాన్ని తరలిస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని నుంచి అనధికారిక మద్యంతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఏలూరు క్రైం, మే 6 : చాట్రాయికి చెందిన వినుకొండ యజ్ఞపుత్రరాజు (42) ఏకారణమో తెలియదు కాని పురుగుమందు తాగి తీవ్ర అస్వస్థతతకు గురయ్యాడు. అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై చాట్రాయి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోళ్ల వ్యర్థాల వ్యాన్ పట్టివేత

ఏలూరు క్రైం, మే 6 : కోళ్ల వ్యర్థాలను చేపల చెరువులకు వినియోగించడానికి తీసుకువెళ్తున్న ఒక వ్యాన్‌ను ఏలూరు రూరల్ పోలీసులు పట్టుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వ్యాన్ డ్రైవర్ ఏలూరు రూరల్ మండలం తిమ్మారావుగూడెంనకు చెందిన నక్కా శ్రీనివాసరావు, వ్యాను యజమాని రాటాలుపై కేసు నమోదు చేశారు.

నూజివీడు హోరా  హోరీ

నూజివీడు క్యాపిటల్ సిటీ ఆఫ్ మ్యాంగోస్. గతంలో 14 పరగణాలకు రాజధాని కేంద్రం. నూజివీడు కోటలో ఇప్పటివరకు మూడు సార్లు మినహా మిగిలిన కాలమంతా 'వెలమ'ల ఆధీనంలో ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఈసారి ఆయనకు గట్టిపోటీ ఎదురైంది. పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరి నూజివీడు సీటు సాధించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో పార్థసారథి మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ప్రతాప్ వరుసగా మూడోసారి గెలిచి, వైసీపీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి దక్కుతుందనే ఆశాభావంతో, గతం కన్నా భిన్నంగా, పట్టుదలతో ఎన్నికల వ్యూహాలు రచిస్తున్నారు. ఈ ఇద్దరు నిన్నటిదాకా మిత్రులే. అసెంబ్లీలో బెంచ్‌మేట్‌లు కూడా. ఇప్పుడు చెరోపార్టీలో ఉండి ప్రత్యర్థులుగా మారారు. ఈ నియోజకవర్గంలో గతంలో గెలిచిన డాక్టర్ ఎమ్మార్‌అప్పారావు, పాలడుగు వెంకట్రావు మంత్రులుగా పని చేశారు. -నూజివీడు

ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత కూటమికి వరం.. వైసీపీ వెనుకబాటు

ఈ నియోజకవర్గంలో ప్రధానపార్టీలైన వైఎస్సార్, తెలుగుదేశం పార్టీలు అంతర్గత తలనొప్పులతో సతమతమవుతున్నాయి. ప్రభుత్వవ్యతిరేఖత, ఉద్యోగులు, టీచర్లలో అసంతృప్తి, పార్టీకి చెందిన గ్రామీణ ప్రజాప్రతినిధుల మధ్య ఉన్న విభేదాలను, జగన్ ఇస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గట్టెక్కిస్తాయా? అనే ఆందోళనలో వైఎస్సార్‌పార్టీ ఉంది. అలాగే స్థానిక తెలుగుదేశంలో గ్రూపు విభేదాలు, ముద్దరబోయిన వెంకటేశ్వరరావు వర్గంను కలుపుకోవడంలో జరిగిన జాప్యం వంటి అంశాలతో తెలుగుదేశం సతమతమవుతోంది. జరగనున్న ఈ ఎన్నికలు చంద్రబాబు, జగన్ మధ్యే అనే అంశాన్ని ప్రజలు చూస్తున్నారు. అదే తమను ఈ సారి ఎన్నికల్లో గట్టు ఎక్కిస్తుందనే ఆశాభావంతో స్థానిక టీడీపీ ఉంది. నూజివీడులో పోటీ మాత్రం నువ్వానేనా అన్నట్లుగా సాగుతోంది. ఎవరు గెలిచినా ఇక్కడ తక్కువ మెజార్టీతోనే విజయం అందుకుంటానని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

పోటీ ఉత్కంఠభరితం

నూజివీడులో పోటీ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. తెలుగుదేశం రెబల్ అభ్యర్థి ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో నామినేషన్ ఉపసంహరించి తిరిగి ఆయనను పార్టీలో చేర్చుకోవడం, తమకు లభించిన అభ్యర్థి పార్థసారథి ఆర్థిక బలవంతుడు కావడంతో తెలుగుతమ్ముళ్ళల్లో జోష్ పెరిగింది. నిన్నటి వరకు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఎన్నికల బరిలో ఉండడంతో, తెలుగుదేశం ఓట్లు చీలి తమకు సునాయాస విజయం లభిస్తుందని వైసీపీ భావించింది. ముద్దరబోయిన తిరిగి సొంతగూటికి చేరుకోవడంతో ఆ పార్టీనేతలు తమ ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నారు.

పార్థసారథి బలాలు

బలహీనతలు

2019 ఎన్నికల పోలింగ్ సరళి:.....

ఈ ఎన్నికలో వైఎస్సార్ పార్టీకి 1,01,950 ఓట్లతో 50.84శాతంతో విజేత అయింది. తెలుగుదేశంకు 85,740 ఓట్లు సాధించి, (42.75శాతం) రెండోస్థానం పొందింది.జనసేనకు 5464 ఓట్లు, 2.72శాతం, బీజేపీకి 1927 ఓట్లు 0.96శాతం ఓట్లు కాంగ్రెస్‌పార్టీకి 1.06శాతం ఓట్లు సాధించింది. 16,210 ఓట్లు ఆధిక్యతతో ఇక్కడ వైఎస్సార్‌పార్టీ విజయం సాధించింది.




మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

బలాలు
- స్థానికుడు, సౌమ్యుడు, వివాదరహితుడు.
- కృష్ణా జలాల తాగునీరు పథకం, మోడల్ హౌసింగ్ కాలనీ అయిన ఎమ్మార్ అప్పారావు కాలనీ,

బలహీనత
- వైసీపీ తరపున రెండుసార్లు గెలిచినా అభివృద్ధి లేకపోవడం.
- పదేళ్లలో కేడర్‌కు వ్యక్తిగత పనులు జరగకపోవడం.
- కుమారుడి వ్యవహారాలతో ప్రజల్లో ఏర్పడిన విముఖత.

కొలుసు పార్థసారథి



బలాలు
- నూజివీడులో వరుసగా రెండు సార్లు ఓటమితో సానుభూతి.
- ఈసారి విజయం సాధించాలని తెలుగు తమ్ముళ్లలో పట్టుదల.
- తొలిసారి నూజివీడు బరిలోకి దిగడం.

బలహీనత
- స్థానికేతరుడు, గెలిచినా స్థానికంగా ఉండడు. విజయవాడలోనే మకాం ఉంటాడని ప్రచారం.
- పార్టీలో స్థానికంగా గ్రూపుల మధ్య విభేదాలు.

దీవెన కాదు.. దగా

- బ్యాంకుల చుట్టూ విద్యార్థుల ప్రదక్షిణలు
- బటన్ నొక్కినా సొమ్ము జమకాలేదని లబ్ధిదారుల ఆందోళన

ముసునూరు, మే 6: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాం. విద్యారంగానికి అధిక ప్రాధ్యాత ఇచ్చి విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నాం అని ముఖ్యమంత్రి జగన్ ప్రతి సభలో చెప్పే మాటలు. అయితే క్షేత్రస్థాయిలో చూస్తే డిగ్రీ, డిప్లొమా, ఇంజనీరింగ్ 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి నాలుగు విడతలుగా చెల్లించాల్సిన విద్యా దీవెన నగదును ఒకసారి మాత్రమే విడుదల చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని సీఎం హడావుడిగా బటన్ నొక్కారు. కానీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు ఇప్పటికి జమ కాలేదు. విద్యార్థుల తల్లులు నగదు కోసం బ్యాంకులు చుట్టూ తిరుగుతున్నారు. సకాలంలో నగదు రాకపోడంతో తమ పిల్లలు చదువుకునే కళాశాలలకు ఫీజులు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. దీంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు ఏం చేయాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వాల విధానాన్ని అమలు చేయకుండా విద్యాదీవెన పేరుతో తల్లుల ఖాతాల్లో నగదు చేస్తామని చెప్పి, నేడు వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు బహిరంగంగా పేర్కొంటున్నారు.

మాటలకే పరిమితం..



నేను ఏలూరు ఓ ప్రైవేట్ కళాశాలలో వసతి గృహంలో ఉంటూ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నా. ఈ ఏడాది విద్యా దీవెన కింద ఒక్క విడత మాత్రమే డబ్బులు వచ్చాయి. వసతి దీవెన నగదు ఒక్క ఏడాది కూడా రాలేదు. సీఎం మాత్రం ఫీజుల కోసం బటన్ నొక్కారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన నగదు మాత్రం తల్లుల ఖాతాల్లో జమ కాలేదు. ఫీజులు చెల్లించాలని కళాశాల యాజమాన్యం ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నాం.

-మండలపు గోపీచంద్, గుళ్ళపూడి

రూ. 6 వేలే జమయ్యాయి..



నేను ఏలూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిప్లమా ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. 2023-24 విద్యా సంవత్సరం లో నాలుగు విడతలకు ఒక్కసారి మాత్రం రూ. 6 వేలు జమ చేశారు. కళాశాల యాజమాన్యం ఫీజుల కోసం ఒత్తిడి చేయడంతో చేసేది లేక అమ్మా నాన్న కష్టపడి కూడబెట్టిన డబ్బును విడతల వారీగా చెల్లిస్తున్నా.

- ఎన్.మణికంఠ, అక్కిరెడ్డిగూడెం.

లెక్కల్లో చూపారు.. కానీ



మా అబ్బాయి కొల్లి చాణక్య, తాడేపల్లిగూడెంలో ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం హాస్టల్‌లో ఉండి చదువుతున్నాడు. 2022-24 నుంచి ఒక్క ఏడాది కూడా వసతి దీవెన అందలేదు. 2023-24 సంవత్సరానికి విద్యా దీవెన డబ్బులు వేయకుండానే ఇచ్చినట్లు వలంటీర్లు ఇంటింటికి తిరిగి ఇచ్చిన కరపత్రంలో ముద్రించారు.

- కొల్లి నాగ వెంకట సత్యవరప్రసాద్, గుడిపాడు



విజయేంద్ర ప్రసాద్, కామినేనికి గజమాలతో సత్కారం



కైకలూరు రోడ్‌షోలో మాట్లాడుతున్న నటుడు నారా రోహిత్

ప్రజా శ్రేయస్సు కోరే వారికే పట్టం కట్టాలి

- రాజ్యసభ సభ్యుడు కేవీ విజయేంద్రప్రసాద్
- కామినేని శ్రీనివాస్‌ను గెలిపించాలంటూ కైకలూరులో రోడ్ షో.. నారా రోహిత్ ప్రచారం

కైకలూరు, మే 6: ఓటు ఎంతో పవిత్రమైనదని ప్రజాశ్రేయస్సు కోరే వారికే పట్టం కట్టాలని రాజ్యసభ సభ్యుడు కేవీ విజయేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం కైకలూరులో కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌కు, ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌ల గెలుపు కొరకు అటపాక నుంచి సీన్నార్‌గార్డెన్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కూటమికి ఓట్లు వేసి ప్రజలు గెలిపిస్తే రాష్ట్ర అభివృద్ధికి సాధ్య పడుతుందని ప్రజలంతా ఆలోచన చేసి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకో వాల్సిన బాధ్యత ఉందన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా పనిచేసిన కామినేని శ్రీనివాస్ ఆయన చేసిన పనులను కైకలూరు దారిపొడవునా చూశానని ఒక్కసారి అవకాశమిస్తేనే వందలకోట్లతో అభివృద్ధి చేసిన వ్యక్తికి రెండో సారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి కైకలూరును అగ్రగామిగా నిలుపుతారన్నారు. చంద్రబాబు, నరేంద్రమోడీ, పవన్‌కళ్యాణ్ ముగ్గురి కలయిక రాష్ట్ర, దేశాభివృద్ధికి పునాదులు పడతాయన్నారు. ప్రజలకు మంచి భవిష్యత్ ఉండాలంటే కూటమికి ఓట్లు వేయాలని కోరారు. కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా కామినేనికి కమలం గుర్తుపై, ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ గతంలో జలగం వెంగలరావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కొల్లేరు ప్రాంతాల్లో ఇచ్చిన సొసైటీలను వాటిని పునరుద్ధరించి ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అప్పటి చెరువులను మరలా తవ్వి ఆయా కుటుంబాలు జీవనోపాధిని మెరుగుపరిచేలా చర్యలు చేపడతానన్నారు. పెద్దింటిఅమ్మవారి సాక్షిగా తాను ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తానని ప్రజలందరూ ఓట్లు వేసి అఖండ మెజార్టీ అందించాలన్నారు. 7 రోజుల పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు నిర్విరామంగా పనిచేసి ప్రతీ ఓటరును పోలింగ్‌బూత్‌కు తీసుకువచ్చి ఓటు వేయించాలన్నారు. ఒక్కసారి ఓటు వేసి ఐదు సంవత్సరాలు ప్రజలు స్వేచ్ఛగా బ్రతికేలా తాను చూస్తానని హామీ ఇచ్చారు. ఆక్వా ఆధారిత ప్రాంతంగా కైకలూరు పేరొందిందని ఆక్వా పరిశ్రమ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ సమావేశంలో సినీనటుడు బొడ్డు మహేష్ మాట్లాడుతూ మోడీ,చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ముగ్గురు త్రిమూర్తులు లాంటివారని వారు త్రికరణశుద్ధితో పనిచేయడానికే ఒక్కటయ్యారని ప్రజలు వీటిని గమనించి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ బీజేపీ పార్లమెంట్ ఇన్‌చార్జి కిలారు దిలీప్, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, జెడ్పీటీసీ కురేళ్ళ బేబి, కైకలూరుసర్పంచ్ డిఎం నవరత్నకుమారి, మాజీ జెడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మీ, మహిళా నాయకురాలు తిరువీధుల శారద, జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్, నల్లగోపుల చలపతి, బీజేపీ నాయకులు వేంపాటి విష్ణురావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : నారా రోహిత్

పరిశ్రమల స్థాపనతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని సినీ నటుడు నారా రోహిత్ అన్నారు. సోమవారం రాత్రి కైకలూరులో కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని రోడ్‌షో నిర్వహించారు. కైకలూరు కూటమి కార్యాలయం నుంచి రోడ్‌షో ప్రారంభం కాగా అడుగడుగున పెద్ద ఎత్తున ప్రజలు స్వాగతం పలికారు. వారపు సంత వద్ద భారీ గజమాలను క్రేన్ సహాయంతో వేశారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నుంచి కాపాడుకుని పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసుకుంటేనే రైతులకు రెండు పంటలకు నీరు అందుతుందని, ఎక్కడికి వెళ్లినా మీ రాజధాని ఏది అంటే చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నామని ప్రాజెక్టులు, పరిశ్రమలు, రాజధాని నిర్మాణం జరగాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం, దేశంలో బీజేపీ గెలుపొందితేనే సాధ్యపడతాయన్నారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతా వరణంలో జీవించాలంటే, భావితరాల ప్రజలకు మంచి భవిష్యత్‌ను అందిం చాలన్నా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో ఐటీ పరిశ్రమ ద్వారా లక్షల ఉద్యోగాలు వస్తాయని, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన చంద్ర బాబు నవ్యాంధ్రను కూడా అభివృద్ధి చేస్తారని ఈ నెల 13న అందరూ వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కైకలూరు అభివృద్ధి చెందా లంటే కామినేని శ్రీనివాస్ అనుభవజ్ఞుడైన నాయకుడని అలాంటి వ్యక్తి సేవల ను వినియోగించుకోవాలన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన చేసిన అభివృద్ధి చిరస్మరణీయంగా ఉందని అంతకు మించి పనిచేస్తారని, కామినేనికి కమలం గుర్తుపై, పుట్టా మహేష్‌కు సైకిల్‌గుర్తుపై ఓట్లు వేసి ఇద్దరినీ అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఓటు చాలా విలువైనదని ప్రజల భవిష్యత్ బాగుండాలంటే ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని జగన్ ఒక చేత్తో ఇచ్చి మరోచేత్తో తెలియకుండా లాక్కుంటు న్నాడన్నారు. సినీనటుడు రఘు, జడ్పీటీసీ కురేళ్ళ బేబి, సర్పంచ్ డీఎం నవరత్నకుమారి, కూటమి సభ్యులు పెన్మెత్స త్రినాథరాజు, నర్సిపల్లి అప్పారావు, బొమ్మనబోయిన విజయలక్ష్మి, కొల్లి వరప్రసాద్, తోట లక్ష్మి, గంగుల శ్రీదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

సినీ నిర్మాత కేఎల్ నారాయణ ప్రచారం

ముదినేపల్లి, మే 6 : సోమవారం ముదినేపల్లి మండలం పెదగొన్నూరులో దుర్గా ఆర్ట్స్ అధినేత, సినీ నిర్మాత డాక్టర్ కె.ఎల్.నారాయణ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, కైకలూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ను గెలిపించాలని డాక్టర్ నారాయణ కోరారు. విశ్వనాద్రిపాలెం, ఉప్పరగూడెం, కర్షక దళితవాడ గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఇదిలా ఉండగా, నిర్మాత కుటుంబ సభ్యులు నితీషాతోపాటు పలువురు మహిళలు ఎన్డీఏ అభ్యర్థులు తరఫున ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్



చిన్నంపేటలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు రామన్

చాట్రాయి, మే 6: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చెయ్యాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు ఎస్ఏ రామన్ అధికారులను ఆదేశించారు. మండలంలోని కోటపాడులో సమస్యాత్మకంగా గుర్తించిన 15, 16, 17 పోలింగ్ కేంద్రాలను సోమవారం రామన్ పరిశీలించారు. ఈ కేంద్రాల్లో మౌలిక వసతులు, ఇతర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నంపేటలోని 12, 13, 14 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలను స్థానిక అధికారులు విధిగా తనిఖీలు చెయ్యాలని, పోలింగ్ రోజు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో ఓటింగ్ శాతం పెరిగేలా ఓటర్లను చైతన్య పర్చాలని ఆదేశించారు.

నూజివీడులో స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

నూజివీడు టౌన్, మే 6: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపట్టిన ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను సోమవారం ఎన్నికల పరిశీలకులు ఎస్ఏ రామన్ పరిశీలించారు. నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 286 పోలింగ్ స్టేషన్‌లకు ఉపయోగించే ఈవీఎంలు సిద్ధంచేసి కమిషనింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న సారథి ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్‌రూమ్‌ను ఆయన పరిశీలించారు. కమిషనింగ్ ప్రక్రియ వివరాలను నూజివీడు ఆర్వో, ఆర్డీవో వై.భవానీ శంకరి పరిశీలకులు రామన్‌కు వివరించారు.

నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్: ఆర్వో భవానీ శంకరి



నూజివీడు, మే 6: ఎన్నికల విధుల్లో పాల్గొంటూ నిర్దీత సమయానికి తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోలేని ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ మరో అవకాశం ఇచ్చిందని, నూజివీడు ఆర్వో, ఆర్డీవో, వై.భవాని శంకరి తెలిపారు. ఈ నెల 4, 5 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్‌ను నిర్వహించగా, అనివార్య కారణాల వల్ల ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకోలేకపోయారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల కమిషన్ ఈ నెల 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్‌కు ఫాం -12ను సమర్పించి పోస్టల్ బ్యాలెట్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. అయితే అధికారులు విధిగా తమ ఎన్నికల డ్యూటీ ఆర్డర్ కాపీని తీసుకుని నూజివీడు ఆర్వో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్‌కు సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.



ఆత్మీయ సమావేశానికి ఆహ్వానిస్తున్న గౌడ నాయకులు

గౌడ సంఘం ఆత్మీయ సమావేశానికి తరలిరండి

చాట్రాయి, మే 6: నూజివీడులో 8వ తేదీన జరిగే నియోజకవర్గ గౌడ సంఘం ఆత్మీయ సమావేశానికి గౌడ కులస్తులంతా తరలివచ్చి జయప్రదం చెయ్యాలని నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షుడు కందుల కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండల సంఘ నాయకులు పానుగళ్ళ కోటేశ్వరరావు, మాదాసు చంద్రకళ, వంగల సుబ్బారావు, ఈడా శ్రీనివాసరావుతో కలిసి మండలంలో అన్ని గ్రామాల్లో గౌడ వర్గీయుల ఇళ్ళకు వెళ్ళి ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించారు. సమావేశానికి రాష్ట్ర గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, ఉమ్మడి కృష్ణాజిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర నాయకులు కేసన శంకరరావు, నూజివీడు అసెంబ్లీ, ఏలూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థులు కొలుసు పార్థసారథి, పుట్టా మహేష్ యాదవ్ తదితరులు హాజరవుతున్నారని కృష్ణ తెలిపారు.

టీడీపీలో చేరిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇసాక్

ముసునూరు, మే 6: రమణక్కపేటకు చెందిన బీజేపీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు ఆముదాల ఇసాక్ సోమవారం టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఇసాక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పడబోతుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతార న్నారు. 30 ఏళ్ళ నుంచి బీజేపీలో ఉంటూ అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నానని, చంద్రబాబు విజనరీ, పాలనా దక్షత నచ్చి టీడీపీలో చేరినట్లు అయన తెలిపారు. టీడీపీ విజయానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రస్తుతం ఇసాక్ నూజివీడు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.

వాహనాల తనిఖీ

ముదినేపల్లి, మే 6: మండలంలో వారం రోజులుగా అధికార్లు రికార్డు స్థాయిలో వాహనాల తనిఖీలను నిర్వహించారు. పామర్రు - దిగమర్రు జాతీయ రహదారిలో, ఏలూరు-కృష్ణాజిల్లా సరిహద్దులో ముదినేపల్లి మండలం పెదపాలపర్రు వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి చెక్‌పోస్టు వద్ద ఇప్పటి వరకు సుమారు 9600 వాహనాలను అధికార్లు తనిఖీ చేయగా, మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు సుమారు 1400 వాహనాలను తనిఖీ చేశాయి. చెక్‌పోస్టు వద్ద సీఐ కృష్ణకుమార్, ఇన్‌ఛార్జ్ అధికార్లు ముదినేపల్లి, మండవల్లి మండల పరిషత్తు కార్యాలయాల ఏవోలు, రమణబాబు, శ్రీనివాస్, ఎస్సై వెంకట్ కుమార్ తదితరులు ఆర్టీసీ బస్సులు, ఆటోలు, బైక్‌లపై వెళ్ళేవారిని కూడా నిశితంగా పరిశీలించారు. చెక్‌పోస్టు వద్ద రూ.లక్ష నగదును సీజ్ చేయగా, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికార్లు భోగేంద్ర ప్రసాద్, కుమార్ మద్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు.